ప్రజాశక్తి
బుధవారం 26 ఫిబ్రవరి 2025
పేజీలు 8

కర్నూలు

నంద్యాల

శ్రీశైల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- భారీగా తరలివస్తున్న యాత్రికులు
- మహా శివరాత్రికి శైవక్షేత్రాలు ముస్తాబు

ప్రజాశక్తి - కర్నూలు/నంద్యాల విలేకరులు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 26న శ్రీశైలంలో మల్లికార్జున, బ్రమరాంభ కళ్యాణం, పాగాలంకరణకు విస్తృత ఏర్పాట్లను చేశారు. తెలుగు రాష్ట్రాల తోపాటు కర్ణాటక, మహారాష్ట్ర , తదితర ప్రాంతాల నుంచి భారీ ఎత్తున తరలి వస్తున్నారు. లాక్షలాది మంది ఇప్పటికే చేరుకున్నారు. శివనామ స్మరణతో శ్రీశైల క్షేత్రం మారుమోగుతోంది. కాలికనడకన, వివిధ వాహనాల ద్వారా, ఆర్‌టిసి బస్సులలో యాత్రికులు శ్రీశైలం వచ్చి చేరుతున్నారు. కర్నూలు జిల్లా ఓరక్వకల్లు మండలం కాల్వబుగ్గలో శివరాత్రి ఉత్సవాలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. మంగళవారం రాత్రి 8 గంటలకు కాల్వ గ్రామంలో నుండి ఉత్సవ మూర్తులు వరప్రయాణం ద్వారాబుధవారం కాల్వబుగ్గకు చేరుకుంటారు. మహానంది, ఓంకారం, యాగంటి, బోగేశ్వరం తదితర శైవక్షేత్రాలు మహాశివరాత్రికి ముస్తాబయ్యాయి.

సివిల్ సప్లయ్ హమాలీల సమస్యలు పరిష్కరించాలి

గడ్డి తింటూ వినూత్న నిరసన

వార్త 3లో..

'కృష్ణా' బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

వార్త 3లో..

పదో తరగతి పరీక్షలపై కర్నూలు కలెక్టర్ సమీక్ష

వార్త 8లో..

దూపాడు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి

వార్త 7లో..

శ్రీశైలదేవస్థానం - శ్రీశైలం
మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు - 2025



శ్రీ స్వామివారు

శ్రీ అమ్మవారు

శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించి తరించండి

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో....

శ్రీ యం. శ్రీనివాసరావు, M.A., MEd.,
కార్యనిర్వహణాధికారి

ముఖ్య కార్యక్రమాలు :

26.02.2025 : మహాశివరాత్రి
సాయంత్రం 5.30 గంటలకు : ప్రభోత్సవం,
రాత్రి 7.00 గంటలకు : నంది వాహన సేవ,
రాత్రి 10.00 గంటల నుండి : శ్రీస్వామివారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ,
రాత్రి 12.00 గంటలకు : శ్రీస్వామి అమ్మవార్ల దివ్య కళ్యాణ మహోత్సవం

27.02.2025 :
సాయంకాలం 5.00 గంటలకు : రథోత్సవం,
రాత్రి 8.00 గంటలకు : తెప్పోత్సవం

28.02.2025 :
ఉదయం : 08.10 ని॥లకు : పూర్ణాహుతి, కలశోద్వాసన, అవభృథం, వసంతోత్సవం, త్రిశూలస్నానం,
సాయంత్రం 6.00 గంటలకు : సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ
రాత్రి 7.30 గంటలకు : ధ్వజావరోహణ

01.03.2025 :
రాత్రి 7.30 గంటలకు : అశ్వవాహనసేవ
రాత్రి 8.30 గంటలకు : పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ.

ఆళ్లగడ్డలో నకిలీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హల్‌చల్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పేరుతో మంగళవారం హల్‌చల్ చేశాడు. మందుల దుకాణాల వద్దకు వెళ్లి తాను డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌నంటూ జండుబాం, ఇతర మందులు తీసుకున్నారు. ఇతని వాలకంపై అనుమానం వచ్చిన మందుల దుకాణాల యజమానులు పోలీసుల దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకుని నకిలీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పరారయ్యాడు . మందుల దుకాణాల యజమానులు ఫోటోతో సహా ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు అందించారు. పరారీ అయిన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఆళ్లగడ్డ పట్టణంలో నకిలీ డ్రగ్ ఇన్ స్పెక్టర్ హల్ చల్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎవరైనా అధికారులమని, డ్రగ్ ఇన్ స్పెక్టర్‌లమని వస్తే ఆధారాలు అడగాలని పోలీసులు సూచిస్తున్నారు. అనుమానం వస్తే ఆ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల ద్వారా వివరాలు తెలుసుకోవాలని సూచిస్తున్నారు. నకిలీలను నమ్మి మోసపోవద్దని పోలీసులు వ్యాపారులను హెచ్చరిస్తున్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : మండలంలోని నాయనపల్లె, పెట్టికోట గ్రామాల మధ్య వెలసిన గుండు మల్లేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ బాల్ బ్యాట్మెంటన్ పోటీలను మాజీ జడ్పిటిసి ఎర్రబోతుల ఉదయభాస్కర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రబోతుల ఉదయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఓటమి రేపటి గెలుపుగా భావించి క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, నీలం సంజీవ కుమార్ రెడ్డి, పిడి భాస్కర్ రెడ్డి, వైవిఎస్ నారాయణరెడ్డి, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం

ప్రజాశక్తి - శిరివెళ్ల : మండల పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో మొదటి విడతగా గత ఆరు రోజుల పాటు జరిగినజ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. సమగ్ర శిక్ష, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ సువర్ణ లత ఆధ్వర్యంలో డిఆర్‌పిల ద్వార జరిగిన శిక్షణ కార్యక్రమంలో 58 మంది అంగన్వాడీ కార్యకర్తలకు కోర్స్ డైరెక్టర్ డిప్యూటీ డిఇఒ డిటి శంకర్ ప్రసాద్ శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు జాతీయ ప్రాథమిక విద్యా బోధన పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లకు వృత్తిరీత్యా నైపుణ్యాభివృద్ధికి దోహద పడుతుందని సూపర్వైజర్ సువర్ణ లత పేర్కొన్నారు.

టెక్కె రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు : టిడిపి

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : నంద్యాల పట్టణంలోని టెక్కె రోడ్డు గత ఐదేళ్లుగా ఆక్సిడెంట్ల కారణంగా అనేక కుటుంబాలకు విషాదాన్ని మిగిల్చిందని, దానికి ముగింపు పలుకుతూ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించినట్లు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఎన్ఎండి ఫిరోజ్ సూచన మేరకు అధికారులు టిడిపి పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్ గారు, వార్డు ఇంచార్జ్ మధు సాయితో కలిసి తక్షణమే స్పీడ్ బ్రేకర్లు మంగళవారం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - గోస్పాడు : భూమి ఉన్న ప్రతి రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని ఒంటి వెలగల గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి స్వప్నిక రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమిలో సారం పెరగడానికి పంట మార్పిడి ఎంతో ఉపయోగకరమని, పంట మార్పిడి వల్ల అధిక దిగుబడులు కూడా సాధించవచ్చని రైతులకు సూచించారు. మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ పంటలు పండించే ప్రతి రైతు పాడి పరిశ్రమ కూడా వ్యవసాయంలో భాగంగానే చూడాలన్నారు. పశు పోషకులు పాడి పరిశ్రమను పెంపొందించుకునేందుకు పశు బీమా పథకాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు రామకృష్ణ, కీర్తి, బాల నరసింహుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ హరితేజ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

ఏడో రోజు సివిల్ సప్లై హమాలీల సమ్మె

- కూలి రేట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల

సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచి వెంటనే ఇవ్వాలని, 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను వెంటనే విడుదల చేయాలని కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం ఏడో రోజు కొనసాగింది. సివిల్ సప్లై గోడౌన్ హమాలీ కార్మికులు ఎంఎల్ఎస్ పాయింట్ దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి కె. మహమ్మద్ గౌస్, యూనియన్ కార్యదర్శి గోపాల్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్నా నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలి రేట్లను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. శివరాత్రి, రంజాన్ పండుగలు వస్తున్నా ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచన చేయడం లేదన్నారు. గత 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను విడుదల చేయకపోవడం వలన హమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ సమ్మె ఈనెల 28 వరకు నిర్వహిస్తామని, అప్పటికి పరిష్కారం కాకపోతే మార్చి 7న విజయవాడలోని డిఎం కార్యాలయం ముట్టడి చేపడతామన్నారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా నిరవధిక సమ్మెకైనా దిగాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం కళ్లు తెరిచి సివిల్ సప్లై హమాలీ కూలిరేట్లను పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గోపాల్, స్వాములుతో పాటు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న కెఎండి గౌస్

పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయి

- ఎపి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి పదవులు వాటంతట అవే వస్తాయని ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అన్నారు. ప్రజలు బట్టలూడదీసినా మాజీ సిఎం జగన్ కు సిగ్గు రాలేదని వ్యాఖ్యానించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని హారూన్ ఫంక్షన్ హాల్లో ఇమాములు, మౌజనులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇమాములు, మౌజానుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 45 కోట్ల రూపాయల విడుదల చేసిందన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి కాదు కదా ఎమ్మెల్యే అయ్యే పరిస్థితి కూడా జగన్‌కు లేదని జోస్యం చెప్పారు. టిడిపి పేద ప్రజల పార్టీ అని, ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మత పెద్దలు, రాష్ట్ర మైనారిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా ముస్తాక్ అహ్మద్‌ను సన్మానిస్తున్న ఇమామలు, మౌజన్లు

మందు బాబులతో ర్యాలీ చేయిస్తున్న పోలీసులు

మందు బాబులకు వినూత్న శిక్ష

- కోర్టు తీర్పును అమలు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - అవుకు : అవుకు మండల పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మందు తాగుతున్న మందు బాబులను అరెస్టు చేసి పోలీసులు కోర్టుకు హాజరు పరగా వినూత్న శిక్ష విధించింది. వారితో ప్లకార్డులు చేత పట్టించి అవుకులోని ముఖ్యమైన ప్రాంతాలలో ర్యాలీ చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు అవుకు పోలీసులు మందు బాబులతో మంగళవారం రోడ్లపై ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. 'బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దు, మద్యం తాగి వాహనం నడపవద్దు, చిన్నపిల్లలకు బైకులను ఇవ్వవద్దు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవాళ్లే వాహనాలు నడపాలి' అంటూ నినాదాలు చేస్తూ మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి : సిఐటియు

మాట్లాడుతున్న సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ వర్కర్లకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసురత్నం, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, రమణ బాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాములపాడు మండల కేంద్రంలో వారు మంగళవారం మాట్లాడుతూ ప్రభుత్వం మారితే అంగన్వాడీ కష్టాలు తీరుతాయని ఆశించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటినా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సెంటర్ల నిర్వహణను అంగన్వాడీలు చేతి నుండి డబ్బులు ఖర్చుపెట్టి నిర్వహిస్తున్నారని తెలిపారు. రకరకాల యాపులతో పని భారం పెరిగిందని, అంగన్వాడీల వేతనాల పెంపు కోసం 42 రోజులు చారిత్రాత్మక సమ్మె నిర్వహిస్తే.. సమ్మె ముగింపు సందర్భంగా వేతనాలు పెంచుతామని మంత్రులతో మినిట్స్ కమిటీ ఇచ్చారని గుర్తు చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా చేస్తూ జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని, సాధికారిక సర్వేలో అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు మంజూరు చేయాలన్నారు. అన్ని యాప్లను ఒకే యాప్‌గా చేయాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మూడు నెలలు ఇవ్వాలన్నారు. లేని ఎడల ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎఒ

ప్రజాశక్తి - చాగలమర్రి : రైతులకు ఎరువులు, క్రిమిసంహారక మందులను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ హెచ్చరించారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలోని న్యూ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల దుకాణమును ఆయన తనిఖీ చేశారు. వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణంలో గత వారం అధిక ధరకు యూరియా అమ్మకం జరిఎ నందుకు యూరియా స్టాకును సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేశామన్నారు. ఎరువుల లైసెన్స్ సస్పెండ్ చేసి 15 రోజుల పాటు ఎటువంటి అమ్మకాలు జరపకూడదని ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతులు 15 రోజుల వరకు న్యూ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ట్రేడర్స్ నందు ఎటువంటి ఎరువుల కొనుగోలు చేయ రాదన్నారు. ఒక వేల అమ్మకాలు జరిపినట్లు నిర్ధారణ అయితే సదరు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ

ఉచితంగా చికెన్ పకోడా, ఉడికించిన గుడ్డు పంపిణీ

ప్రజాశక్తి - వెలుగోడు

పట్టణంలోని మాదీనా చికెన్ సెంటర్ యాజమాన్యం షంషీర్ అలీ, జన్నత్ అలీ, ఫిరదోస్ అలీ ఆధ్వర్యంలో ఉచితంగా చికెన్ పకోడా, ఉడికిన గుడ్డును పంపిణీ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ చికెన్ తింటే రోగాలు వస్తాయోమోనన్న అపోహను తొలగించేందుకు ప్రభుత్వాలు అనేక ప్రకటనలు చేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగానే తమ వంతు సహాయంగా పట్టణ ప్రజానీకానికి 200 కేజీల చికెన్ పకోడా, ఉడికించిన 2 వేల కోడిగుడ్లు ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. వెంకాబ్ చికెన్ బ్రాంచ్ మేనేజర్ నారాయణ, ఫీల్డ్ సూపర్ వైజర్ మురళీ ప్రత్యక్షంగా తిలకించారు. ఉచితంగా పంపిణీ చేస్తున్నందుకు ప్రజలు గుమి కూడారు. ఒక గంటలోపే అన్ని పంపిణీ చేశామని మదిన చికెన్ యాజమాన్యం పేర్కొంది.

ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని బెలుం గుహల వద్ద సందర్శకుల దాహార్తి తీర్చేందుకు ఎస్ఎంఎస్ కంపెనీ డైరెక్టర్ కె రామచంద్ర రావు ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ఎస్ఎంఎస్ కంపెనీ సివిఒ ఖలీల్ సౌదాగర్, డిజిఎం సురేష్ బాబు, ఏపి టూరిజం బెలుంగుహల మేనేజర్ అమర్నాథ్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెలుంగుహలకు నిత్యం వేల సంఖ్యలో సందర్శకులు వస్తుంటారని తెలిపారు. వేముల మండలం తుమ్మలపల్లి వద్ద ఉన్న యుసిఐఎల్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఎస్ఎంఎస్ లిమిటెడ్ కంపెనీ బృందం ఒక రోజు బెలుం గుహలను సందర్శించి అక్కడ సందర్శకుల దాహార్తి కష్టాలు చూసి కంపెనీ డైరెక్టర్ కె రామచంద్ర రావు కంపెనీ తరుపున కూల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకొని నేడు లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు చేశారన్నారు. కూల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో సందర్శకులు హర్షం వ్యక్తం చేశారు. అంతక ముందుఖలీల్ సౌదాగర్, డిజిఎం సురేష్ బాబు, సిబ్బంది సురేష్ రెడ్డి, ఎపి పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్‌ను టూరిజం సిబ్బంది దుశ్శాలువా, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బెలం గృహలు సిబ్బంది శివశంకర్ రెడ్డి, వెంకట రెడ్డి గిరి, నిజాముద్దీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ హమాలీల సమస్యలు పరిష్కరించాలి

- గడ్డి తింటూ వినూత్న నిరసన

ప్రజాశక్తి - గూడూరు

సివిల్ సప్లయ్ హమాలి కార్మికులకు పెంచిన కూలిరేట్ల జిఒను వెంటనే విడుదలచేసి 13 నెలలుగా పెండింగులో ఉన్న కూలీల నిధులను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని సిఐటియు గూడూరు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కర్నూలు జిల్లా గూడూరులో సివిల్ సప్లయ్ గోడౌన్ హమాలీ కార్మికులు ఎంఎల్ఎస్ పాయింట్ దగ్గర హమాలీలు 'గడ్డి తింటూ' నిరసన తెలిపారు. సివిల్ సప్లయ్ హమాలి నాయకులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిరసన తెలిపారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్, సివిల్ సప్లయ్ హమాలి నాయకులు రాజశేఖర్, నాగేష్, మధు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెంచిన కూలిరెట్లను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. శివరాత్రి, రంజాన్ పండుగలు వస్తున్నా ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచన చేయడం లేదని హమాలి కార్మికులు ఏమితినాలో వారిపిల్లలకు ఏం పెట్టాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారన్నారు. కార్మికుల కూలిరెట్ల జిఒను విడుదలవేసి నిధులు ఇవ్వకపోతే హమాలి కార్మికులు గడ్డి తిని బతికే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. 13 నెలలుగా పెండింగులో ఉన్న కూలీల నిధులను విడుదల చేయకపోవడం వలన హమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఇప్పటికే

గడ్డి తింటూ వినూత్న నిరసన తెలుపుతున్న కార్మికులు

పెండింగులో ఉన్న ఇపిఎఫ్ కేసులను రద్దు చేయాలని, దసరా బోనస్ కుట్టు కూలి రేట్లలో పెంచి ఇవ్వాలని, అమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులను గుర్తించాలని, సివిల్స్ నామాలు కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే మార్చి 7న విజయవాడలోని డిఎం కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు. అప్పటికి దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా నిరవధిక సమ్మె కైనా దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. గూడూరు సివిల్ సప్లయ్ అమలు కార్మికులు దానమన్న, మద్దిలేటి, రంగన్న, సుంకన్న, కృప, భూత రామాంజనేయులు, కొమ్మురాజు, సురేష్, లతో పాటు సివిల్ సప్లయ్ కార్మికులు పాల్గొన్నారు.

'కృష్ణా' బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

- రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో ర్యాలీ

- మద్దతుగా పాల్గొన్న వైసిపి, సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల

ఏపీ అంటే అమరావతి, పోలవరం కాదని, అందరి ప్రదేశ్ అని పాలకులు గుర్తెరగాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాయలసీమలో మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థలో వున్న ప్రాజెక్టులకు నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం అమరావతిలో వందల కోట్లు ఖర్చుతో నూతన రిజర్వాయర్లను నిర్మించతలపెట్టిన తీరు పట్ల రాయలసీమ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్నారు. కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపు మేరకు మంగళవారం నంద్యాలలో రైతులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వైసిపి, సిపిఐ, సిపిఎం, ముస్లిం లీగ్, ఎఐకెఎస్‌తో పాటు రైతు, వాణిజ్య, వర్తక, కార్మిక సంఘాలతో పాటు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించి పాల్గొన్నాయి. నంద్యాలలో పెద్ద బండ దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి గాంధీ చౌక్ కల్పనా సెంటర్ శ్రీనివాస నగర్ సెంటర్ మీదుగా తాలూకా ఆఫీస్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు 80 టీఎంసీల నీరందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా డెల్టాకు నీరివ్వవలసిన అవసరం లేదన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి వందలాది టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేస్తూ రిజర్వాయర్‌ను

ర్యాలీలో పాల్గొన్న వైసిపి, సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు

ఎండగడ్తూ రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి పాలకులు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతలా వ్యవహరించడం మంచి పరిణామం కాదని, ప్రజల ఆకాంక్షలను గౌరవించి నిర్ణయాలను తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలులోనే కృష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరిట రాసిన లేఖను నంద్యాల తహశీల్దారు ప్రియదర్శినికి అందజేశారు. ర్యాలీలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, సిపిఐ నాయకులు రంగనాయకులు, సిపిఎం నాయకులు రాజశేఖర్, రైతు నాయకులు ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, బెక్కం రామసుబ్బారెడ్డి, ఎంసి.కొండారెడ్డి, ఐఎంఎల్ పార్టీ నాయకులు సలాం, వైసిపి నాయకులు సోమశేఖర రెడ్డి, జానో జాగో ముస్లిం వేదిక జాతీయ కార్యదర్శి సయ్యద్ మహబూబ్ బాష, క్రిష్టియన్ జెఏసీ నాయకులు జాన్, వ్యాపార సంఘం నాయకులు సత్యనారాయణ, న్యాయవాదులు శంకరయ్య, నాగ కృష్ణారెడ్డి, కరిమద్దెల ఈశ్వరరెడ్డితో పాటు అనేక ప్రజా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.

దారులన్నీ శ్రీశైలం వైపే ..

- కాలినడక భారీగా చేరుకుంటున్న భక్తులు

కాలినడకన వస్తున్న భక్తులు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవార్ల దర్శనానికి శ్రీశైలానికి నడక మార్గాన భక్తులు భారీగా తరలి వస్తున్నారు. మల్లన్న కళ్యాణం సమయం సమీపిస్తుండడంతో నంద్యాల, కర్నూలు, అనంతపూర్, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాల నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి లక్షలాదిగా తరలి వస్తున్నారు. నడకదారిలో భాగంగా ఆత్మకూరు మండలం వెంకటాపురం నుండి భక్తులు వస్తున్నారు. శివ స్వాములు ఇరు ముడులతో వివిధ వాహనాల్లో వెంకటాపురం చేరుకొని అక్కడినుండి నడక మార్గంలో 42 కిలోమీటర్ల పాదయాత్ర సాగిస్తున్నారు. దాతలు ఏర్పాటు చేసిన అన్నదానం, శ్రీశైల శివసేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు స్వాములు పెద్ద సంఖ్యలో వినియోగించు కుంటున్నారు. అలాగే భీమునికొలను, కైలాస ద్వారము వద్ద ఉచిత వైద్యశాలలో మందులు, దారి పొడవున అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. దేవస్థానం ఏర్పాటు చేసిన తాగునీరు వినియోగించు కుంటూ నడకను సాగిస్తున్నారు. అలాగే హా ట కేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన చలవ పందిరిలో సేద తీర్చుకుంటూ నేరుగా అక్కడ నుండి సాక్షి గణపతి అధిక సంఖ్యలో భక్తులు దర్శించు కుంటూ అక్కడ నుండి శ్రీశైలం మల్లన్న దర్శించు కునేందుకు వస్తున్నారు. దేవస్థానం ఏర్పాటు చేసిన శివ దీక్ష శిబిరాలు, చంద్రావతి కళ్యాణ మండపాలు అన్ని శివ స్వాములతో నిండి పోయాయి. శివ దీక్షా స్వాములు ఇరుముడిని శివదీక్ష శిబిరాల్లో సమర్పించు కుంటున్నారు. అలాగే పాతాళ గంగలో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం కళ్యాణ కట్టలో తలనీలాలను సమర్పించుకుంటున్నారు. నేడు జరిగే స్వామి అమ్మవార్ల పాగాలంకరణ, కల్యాణోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు లక్షలాదిగా తరలి వస్తున్నారు.

అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న కలెక్టర్

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైల మండలం పరిధిలోని లింగాలగట్టు ఎగువ ఘాట్‌లోని అభయ ఆంజనేయస్వామి దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జెసి విష్ణు చరణ్ మంగళవారం దర్శించుకున్నారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అక్కడ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. కలెక్టర్ వెంట శ్రీశైల మండల తాసిల్దారు శ్రీనివాసులు, ఆలయ నిర్వాహకులు చింతకాయల కోదండం, సోమేశ్వరరావు, పెద్ద రమణ, మల్లేష్, చిన్న రమణ, కొవిరి రమణ తది తరులు ఉన్నారు. అంతకుముందు స్వామి అమ్మవార్ల గజవాహన సేవ గ్రామోత్సవంలో కలెక్టర్ పాల్గొన్నారు.



స్వామి అమ్మవార్ల గజవాహన సేవలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జెసి విష్ణు చరణ్ తదితరులు

మల్లన్నను దర్శించుకున్న చెన్న సిద్ధరామ శివాచార్య మహా స్వామి వార్లు

శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి అమ్మవార్ల ను దర్శించుకునేందుకు చెన్న సిద్ధ రామ శివాచార్య మహా స్వామివార్లు శ్రీశైలం చేరుకున్నారు. స్వామివార్లకు దేవస్థానం ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించినంతరము స్వామి వార్ల ఆశీస్సులు పొందారు.

మహారాజ శ్రీ గౌరవ కుటుంబ న్యాయస్థానం, ఖమ్మం
DOP No: 41/2024

Between
పెనుగొండ యోహాన్ .... పిటిషనర్
మరియు
పెనుగొండ @ ఉన్నవ సుసన్న .... రెస్పాండెంట్

టు :
రెస్పాండెంట్ :
పెనుగొండ @ ఉన్నవ సుసన్న, W/o యోహాన్ , D/o ఉన్నవ దత్త బాబు , age:32 years, occu: ప్రైవేట్ జాబ్ , C/o ఉన్నవ దత్త బాబు, LEF చర్చి, Evangilist, YMCA గ్రౌండ్స్,కర్నూల్, ఆంధ్రప్రదేశ్

నోటీసు

పైన తెలిపిన పిటిషన్ నందు మీరు ప్రతివాదిగా ఉండి ఉన్నారు. ఇట్టి కేసులో గౌరవ కోర్టువారు మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికిని మీరు ఉద్దేశపూర్వకముగా వాటిని తిప్పి పంపినందున కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన ఇవ్వనైనది ఇట్టి కేసు మీ హాజరు నిమిత్తం ది :17-03-2025 న పై కోర్టు వారి వద్ద ఉన్నది. కావున ది :17-03-2025 ఉదయం గం 10:30 ని।। లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలను తెలియజేయ గలరు. లేనిచో సదరు కేసును మీకు పరోక్షంలో నిర్ణయించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో //
రెంటపల్లి రాజేష్, M. Sc, LLB
న్యాయవాది, ఖమ్మం
సెల్ :9397337007

మహారాజశ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం.238/2023 ఇన్ ఓ.యస్.నెం.1005/2020

యం.యన్.వి.ప్రసాద్‌రెడ్డి వగైరా ... డిక్రిహొల్డర్
-వర్సెస్-
ఎ.సుబ్బయ్యబాబు వగైరా ... జె.డి.ఆర్‌లు

1వ మరియు 2వ జె.డి.అర్‌లకు
అర్డర్ 21 రూలు 35 ప్రకారం నోటీసులు

1.ఎ.సుబ్బయ్యబాబు
2.పద్మ భర్త ఎ.సుబ్బయ్యబాబు,
ఇద్దరి నివాసం,ఇంటి.నెం.45/202-1,
కె.యన్.ఆర్.స్కూలు ప్రక్కన,
వెంకట రమణకాలని,మెయిన్ రోడ్డు, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులపైన 11-05-2023 వతేదిన పొందిన డిక్రిని అమలు జరపమని షెడ్యూలు దాఖల ఆస్థిని స్వాధీనం కోరినాడు.ఇందులో 1,2 జె.డి.ఆర్‌లు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 16-04-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :
కర్నూలు జిల్లా కర్నూలు సబ్-రిజిష్ట్రర్ జిల్లా,కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్‌లోని, ఇంటి.నెం.45/202-1,
తూర్పు : రస్తా. పడమర : కె.యన్.ఆర్.పబ్లిక్ స్కూల్.
ఉత్తరం : వాది యొక్క ఇదే ఇంటిలోని మరొక భాగం.
దక్షిణం : వి.ఆర్.కాలనీ రోడ్డు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
తేది : 16-4-2025

కాపు రామక్రిష్ణారెడ్డి
డి.హెచ్.ఆర్.పరం అడ్వకేటు
కర్నూలు.

మహారాజశ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్. నెం. 352/2023

ఎన్. సురేష్ .... వాది
వర్సెస్
పి. వెంకటేశ్వరరావు,
తండ్రి పెద్ద వీరయ్య,
విఆర్‌ఓ గా పనిచేస్తున్నాడు,
R/o. H.No. 4-149-32-11-14-1,
టీచర్స్ కాలని,
డోన్ (మం), నంద్యాల జిల్లా. ..... ప్రతివాది

దావా సమన్లు

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీ పై ప్రాంసరీ బాకీ రాబట్టుటకు గాను దావా దాఖలు చేసివున్నారు. సదరు దావా 25-03-2025 తేదీన ఉదయం 10-30 గంటలకు హాజరు కావలసినదిగా ఉత్తర్వులు ఇచ్చివున్నారు. కనుక మీరు గాని మీ తరపున వకీలు గారు గాని హాజరై పై కోర్టు నందు ఆక్షేపణలు తెలియజేసుకునవచ్చును. లేనిచో సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 25-03-2025

మీనిగ కుమారి
అడ్వకేట్, డోన్.
సెల్ : 8555054872.

మహారాజ శ్రీ కర్నూలు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.863/2024

1.యం.రామపుల్లయ్య
2.యం.శ్రీనివాసులు ... వాదులు
-వర్సెస్-
1.యస్.నిజాముద్దిన్
2.యం.వెంకటేశ్వర్లు ... ప్రతివాదులు

1,2ప్రతివాదులుకు దావా సమన్లు

1. యస్.నిజాముద్దిన్ తండ్రి ఇమామ్‌సా, ఇంటి.నెం.11/112-1ఎ,జి, అబ్బాస్‌నగర్, కల్లూరు గ్రామం, కర్నూలు జిల్లా.
2.యం.వెంకటేశ్వర్లు, తండ్రి లేటు రామయ్య, ఇంటి.నెం.11/536ఎ,జి, అబ్బాస్‌నగర్, కల్లూరు గ్రామం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులుగాని, ప్రతివాదుల మనుష్యులుగాని వారి బంధువులుగాని షెడ్యూలు ఆస్థిలో ప్రవేశించకుండా వాది యొక్క హక్కును మరియు అనుభవంను భంగం కలిగించకుండా వాదులు ప్రతివాదులపైన మరియు దావా ఖర్చులు,రాగోరి దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 24-3-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

1. షెడ్యూలు :-
కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిష్ట్రర్ జిల్లా, మండలం, గ్రామములో సర్వే నం. 507, 512, విస్థీర్ణం. 3.83 సెం.లో ప్లాట్ నం.155, 156, ఇంటి ప్లాట్లు
తూర్పు : ప్లాట్ నం.153, పడమర : ప్లాట్ నం.154
ఉత్తరం : సర్వే నం. 509, దక్షిణం : 20 అడుగుల కాలనీ రోడ్డు.

2. షెడ్యూలు :-
కల్లూరు సబ్-రిజిష్ట్రర్ జిల్లా, మండలం, గ్రామములో, భగవాన్ నగర్, ప్లాట్ నం.157 సర్వే నం. 507, 512, విస్థీర్ణం. 0.81 సెం.లో ప్లాట్ నం.157,
తూర్పు : ప్లాట్ నం.158, పడమర : ప్లాట్ నం.154
ఉత్తరం : సర్వే నం. 509 లో ప్లాట్‌లు,
దక్షిణం : 20 అడుగుల వెడల్పు గల కాలనీ రోడ్డు.
మొత్తం విస్థీర్ణం ప్లాట్ నం.155, 156, 157, 4.64 సెంట్ల లిస్ట్‌లోనివి.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 24-3-2025

సి.లోకేశ్వరయ్య
సి.శాంతమూర్తి
వాదుల పరం అడ్వకేట్లు
కర్నూలు.

భక్తుల సేవలో నాయి బ్రాహ్మణ అన్నసత్రం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్ : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అఖిల భారత నాయి బ్రాహ్మణ అన్నసత్రం సంఘం భక్తులను ఎంతగానో ఆదరించి ఏర్పాట్లను చేస్తూ ముందుకు సాగుతుంది. శివరాత్రి సందర్భంగా సత్రంలో తారతమ్యం లేకుండా గదులను అవకాశం ఉన్నంత వరకు సమకురుస్తూ అందరినీ ఆదుకుంటున్నామని సత్రం కార్యదర్శి ఆత్మకూర్ ఎం. శివయ్య మంగళవారం తెలిపారు. శివరాత్రికి సత్రంలో బుధవారం రాత్రి 9–10 గంటల వరకు భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన కుమారి మయూరి, హైదరాబాద్ వారిచే భరతనాట్యం, కుమారి పగిడిపాల సృజన, శ్రీమతి రమ్య కర్నూలు వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి 10:00 నుండి గొప్ప నాదస్వర కచేరి విద్వాంసులు శ్రీమునిరాజు, కె. మునిరాజేశ్వరి శ్రీకాళహస్తి, ఎం. నాగేశ్వరరావు గుల్లదూర్తి, ఎం. నరిష్ నందికొట్కూరు, బి.కేశవ నారాయణ, గుడిపాడు కడప వారిచే సాంస్కృతిక కళారూపాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

క్షేత్రంలో ఎఎస్‌పి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - మహానంది : నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేశామని నంద్యాల ఎఎస్‌పి మంద జావలి పేర్కొన్నారు. మహానందిలో బందోబస్తు ఏర్పాట్లను ఆమె మంగళవారం పరిశీలించారు. క్యూలైన్ల నిర్వహణ, పార్కింగ్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాలపై ఆలయ ఇఒ నల్లకాల్వ శ్రీనివాస్ రెడ్డి, మహానంది ఎస్‌ఐ రామ్మోహన్ రెడ్డి, దేవస్థానం సిబ్బందితో చర్చించారు. మూడు రోజుల పాటు జరిగే శివరాత్రి ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు నుంచి వేలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. స్థానిక వ్యాపారస్తులు భక్తులకు ఇబ్బంది కలవకుండా తమ వ్యాపారాలను చేసుకోవాలని సూచించారు. మహానందిలో రెండు చోట్ల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో జాతరలో నిరంతర నిఘా ఉంటుందని, డ్రోన్లను వినియోగించి గస్తీ నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల విజయవంతానికి భక్తులు సహకారం అందించాలని ఆమె కోరారు.

ఉత్సవాలకు సిద్ధమైన దుర్గా భోగేశ్వర ఆలయం

ప్రజాశక్తి - గడివేముల : మండలంలోని గడియల గ్రామ సమీపంలో దక్షిణ కాశీగా పేరుందిన శ్రీదుర్గా భోగేశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఇఒ ఎ. రామానుజన్ మంగళవారం తెలిపారు. ఇఒ మాట్లాడుతూ ఏళ్ల తరబడి శ్రీ దుర్గాభవాగేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు జాగరణకు వస్తారని, ఇక్కడ శ్రీదుర్గా భూవేశ్వరు కళ్యాణం, రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 26న జాగరణ, 27న స్వామివారి కళ్యాణం, 28న రథోత్సవం ఉంటుందన్నారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నంద్యాల, నందికొట్కూరు ఆర్‌టిసి డిపో వారు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఎస్‌ఐ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

భక్తులకు రెండు రోజులు ఉచిత అన్నదానం

ప్రజాశక్తి - కొత్తపల్లి : మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలను భారతీ క్షేత్రం పరిసర ప్రాంతంలో రెండు రోజులపాటు ఉచిత అన్నదానం ఏర్పాటు చేసినట్లు శాలివాహన కుమ్మర్ల సంఘం కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా కొలను భారతి పుణ్యక్షేత్రంలో జాగరణ సందర్భంగా అల్పాహారం, ఉచిత అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది శాలివాహన సంఘం ఆధ్వర్యంలో 15 ఏళ్ల నుంచి శివరాత్రి సందర్భంగా క్షేత్రంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మండల వ్యవసాయ అధికారిగా సుమతి

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరం మండలం ఇన్చార్జి వ్యవసాయ అధికారిగా సుమతి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మండలంలోని నరసాపురం, టి లింగందిన్నె గ్రామాలలో ఎఇ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుందిలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగి ఉండాలన్నారు. ఇప్పటి వరకు మండలంలో 5250 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగిలిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు మరియు ఫహీమా తబస్సుమ్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది లాలూ గోపి, విజయ రాణి, రైతులు పాల్గొన్నారు.

సర్వపాపహరణం.. మహానందీశ్వరం..!

- నందీశ్వరుడి జన్మస్థలమే మహానంది పుణ్యక్షేత్రం
- భక్తుల ఇలవేల్పుగా శ్రీ కామేశ్వరిదేవి
- శిల్పకళా సంపదకు నిలయం మహానంది

ప్రజాశక్తి - మహానంది

దట్టమైన నల్లమల అడవుల మధ్యలో ప్రకృతి సోయగాల నడుమ ఆధ్యాత్మిక పరవశంతో భక్తులకు కనువిందు చేసే సర్వపాపహరణం.. మహానందీశ్వర పుణ్యక్షేత్ర. ఈ క్షేత్రంలో ఈశ్వరుడు సాలగ్రామ రూపంలో గోపాదముద్రతో స్వయంభుగా మహానందీశ్వరుని స్వరూపంలో భక్తులకు దర్శమిస్తుంటాడు. మహానందీశ్వరునితో పాటు భక్తులకు కొంగుబంగారంగా పిలవబడే శ్రీ కామేశ్వరిదేవి అమ్మవారు కొలువై ఉన్నారు. అందమైన అద్దాల మండపంతో శ్రీ సీతా సమేత కోదండ రాములవారీ ఆలయం ఉంది. ఆలయంలో శిల్పకళా సంపద భక్తులను మైమరిపిస్తోంది. మహానంది క్షేత్రమంటే భక్తులకు ముందుగా గుర్తుకొచ్చేది కోనేరు పుణ్యస్నానాలు. క్షేత్రంలో ఉన్న మూడు కోనేరుల్లోని నీళ్ల స్వచ్ఛమైన స్పటిక రంగులో ఏడాది పొడుగునా ఒకేలా ప్రవహిస్తూ భక్తులను ఆనంద పరవశంతో నింపుతున్నాయి. మహానంది పుణ్యక్షేత్రం నంద్యాల నుండి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది.

మహానంది క్షేత్రం చరిత్ర.. పూర్వం కృతయుగంలో శిలాదుడనే మహర్షి నల్లమల అభయారణ్యంలో సంతాన ప్రాప్తి కోసం కఠోర తపస్సు ఆచరించారు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు శిలాదమహర్షికి ప్రత్యక్షమై ఏమి కావాలని అడిగారు. అందులకు శిలాదుడు సంతానం కావాలని కోరగా.. శివుడు ఒక అయోనిజుడైన సంతానంను ప్రసాదించెను. అలా కలిగిన పుత్రునకు నందనుడు అని నామకరణం చేసి సకల వేదములను, శాస్త్రములను నేర్పిస్తూ అల్లారుముద్దుగా పెంచెను. కొంత కాలానికి నందనుడు పరమేశ్వరుడిచ్చిన ఈ జన్మను ఆయన సేవలోనే తరించేలా చేసుకోవాలని నిర్ణయించి తన తండ్రి వలే కఠోర తపస్సు ఆచరించెను. తపస్సు చేస్తూ ఉండగా అతనిపై సర్పముల నివాసమైన పుట్ట ఏర్పడెను. ఈ అద్భుత భక్తికి మెచ్చిన ఈశ్వరుడు ప్రత్యక్షమై నాయనా నందనా నీకు ఏమి కావాలి, ఎందు కోసం ఇంత భయంకరమైన తపస్సు చేయుచున్నావని అడిగేను. అప్పుడు నందనుడు ఈశ్వరునికి ఎదురుగా ప్రణమిల్లి స్వామి మీ అనుగ్రహంతో జన్మించిన నా ఈ జన్మను మీ సేవతోనే తరింపజేయాలని తన కోరికను చెప్పెను. ఆయన తపస్సు చేసిన పుట్టనే కలియుగ ప్రవేశానంతరం సాలగ్రామ రూపముగా మారి స్వయంభు మహానందిశ్వరుడిగా ప్రసిద్ధి చెందింది.

విఆర్ఎ కుటుంబానికి న్యాయం చేయాలి : సిఐటియు



ప్రజాశక్తి - డోన్ : డోన్ డివిజన్, అవుకు మండలం, ఉప్పలపాడు గ్రామంలో భూ సర్వేలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన ఉప్పలపాడు విఆర్ఎ తలారి రాముడు(56) కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. శివరాం, ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డోన్ డివిజన్ నాయకులు టి. రామచంద్రుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి బి. రామనాయుడు, డోన్ మండల ఉపాధ్యక్షులు శివశంకర వరప్రసాద్, సహాయ కార్యదర్శి రంగయ్యలతో కలిసి వారు ఆర్‌డిఒ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి. అంజన్ బాబుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భూ సమగ్ర సర్వేలో భాగంగా సోమవారం భూములు సర్వే చేస్తుండగా.. భూముల కొలతలు కొలిచే ఇనుప పరికరం రోవర్ పొలంలో కిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందారని గుర్తు చేశారు. తలారి రాముడు ఉప్పలపాడు గ్రామంలో 30ఏళ్లుగా గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. అతనికి భార్య తలారి లక్ష్మీదేవి, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. వారిలో కుమారుడు రవి కుమార్, కుమార్తె రాజేశ్వరి పుట్టుకతోనే వికలాంగులని వారు జీవితాంతం మంచానికే పరిమితమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తలారి రాముడు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రూ. 50లక్షల నష్టపరిహారం చెల్లించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో డోన్, ప్యాపిలి విఆర్ఎలు రవికుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బీసీ ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదాల పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత నిధులతో మూడు రోజుల పాటు ఉచితంగా చేపడుతున్న లడ్డు ప్రసాదం పంపిణీని మంగళవారం ప్రారంభించారు. లడ్డు ప్రసాదాన్ని టిడిపి నాయకురాలు బిసి ఇందిరా రెడ్డి తయారు చేసి వాహనాల్లో యాగంటికి పంపించారు. యాగంటి దేవస్థానంలో ఉచిత ప్రసాదాల పంపిణీ కేంద్రాన్ని ఆలయ ఈవో బి చంద్రుడు, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్యలు ప్రారంభించి భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో లడ్డు ప్రసాదాన్ని భక్తులకు మూడు రోజులపాటు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాగంటిపల్లె ఉపసర్పంచి బండి మౌళేశ్వర రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బత్తుల భాస్కర్ రెడ్డి, బండి హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

యాగంటిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ఇఒ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం వద్ద ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి పూజలు నిర్వహించారు. ధ్వజారోహణ ఘనంగా జరిపారు. కార్యక్రమంలో యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌళేశ్వర రెడ్డి, ఆలయ పూజారులు, సిబ్బంది ప్రసాద్,రమేష్ బాబు పాల్గొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల వసతి సదుపాయాలు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

రుణాల కోసం పోటెత్తిన నిరుద్యోగులు

ప్రజాశక్తి - ఆదోని

స్వయం ఉపాధి పథకాల రుణం కోసం లబ్ధిదారులు పోటెత్తారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ కృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ శాంత ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణ మాట్లాడారు. ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 42 వార్డులు ఉన్నాయన్నారు. ఈనెల 27న సాయంత్రం వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, ఇప్పటికే లబ్ధిదారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. మొదటిరోజు 20వ వార్డు వరకు ఇంటర్వ్యూలు జరిగాయన్నారు. 98 యూనిట్లు ఉన్నాయని, సుమారు 2,600 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. టిపిఆర్ఓ శ్రీనివాసులు, మెప్మా సిటీ మార్కెటింగ్ మేనేజర్ జిలాన్ ఆర్‌పిలు ఉన్నారు.

పోటెత్తిన దరఖాస్తుదారులు

బ్యాంకు రుణాల కోసం సుమారు 2,600 మంది దరఖాస్తు చేసుకున్నారు. యూనిట్లు మాత్రం కేవలం 98 ఉండడంతో దరఖాస్తు చేసుకున్న వారిలో అప్పుడే నిరాశ కనపడింది. రాజకీయ పలుకుబడి ఉన్న వారికే రుణాలు మంజూరయ్యే అవకాశం ఉందని కొందరు బహిరంగంగానే విమర్శించారు. ఆశ చూపి నిరాశపరచడం ప్రభుత్వానికి తగదు అన్నారు. ఇంత డిమాండ్ ఉన్నా నామమాత్రంగా యూనిట్లు ఇవ్వడం ఏమిటని నిలదీశారు. అర్హులైన వారికే బ్యాంకు రుణం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న కమిషనర్ కృష్ణ

ఒకే మాసంలో పట్టాభిషేకం, జన్మదినం

- పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మాట్లాడుతున్న పీఠాధిపతులు

మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి పట్టాభిషేకం, జన్మదినం ఒకే మాసంలో ఉండడం విశేషమని శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. మార్చి 1 నుంచి 6 వరకు శ్రీగురు వైభవోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే శ్రీమఠం అధికారులు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలోని ప్రముఖులను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు చెప్పారు. మార్చి 1న రాఘవేంద్రస్వామి పట్టాభిషేకం, 6న రాఘవేంద్రస్వాముల జన్మదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులకు అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో జరగనున్న శ్రీగురు వైభవోత్సవాలను విజయవంతం చేయాలని మేనేజర్ వెంకటేష్ జ్యోషి కోరారు.

శివరాత్రి ఉత్సవాలు చర్యలు

- డీఎస్పీ ఉపేంద్ర బాబు

ప్రజాశక్తి - నందవరం

శివరాత్రి మహోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించాలని డీఎస్పీ ఉపేంద్ర బాబు తెలిపారు. మంగళవారం ఆయన గురజాల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గురజాల శ్రీరామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, వారికి ఇబ్బంది కలుగకుండా బందోబస్తు ఇవ్వాలని సూచించారు. ఎమ్మిగనూరు రూరల్ సిఐ బీవీ.మధుసూదన్, నందవరం ఎస్ఐ వి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ ఉపేంద్ర బాబు

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - ఆలూరు

విద్యార్థుల బంగారు భవిష్యత్తును సైబర్ నేరాల ముసుగులో పడి నాశనం చేసుకోవద్దని ఎస్ఐ దిలీప్ కుమార్ సూచించారు. మంగళవారం ఆలూరులోని రాఘవేంద్ర డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన, రక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, వాటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరాల వల్ల బాధించబడితే వెంటనే 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న డీఎస్పీ ఉపేంద్ర బాబు

ఏపిజిబి ప్రధాన కార్యాలయం

కడపలోనే కొనసాగించాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

ప్రజాశక్తి - హాలహర్వి



హాలహర్విలో ధర్నా చేపడుతున్న నాయకులు

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం హాలహర్వి ఎపిజిబి కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో మరో మూడు బ్యాంకులు విలీనమైన తర్వాత ఏర్పడిన బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే ఉండాలని గతంలో నిర్ణయించారని తెలిపారు. అమరావతికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని, లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎపిజిబి మేనేజర్ గీత, సిఐటియు నాయకులు కృష్ణ, ఈరన్న, రేణుకమ్మ, అశోక్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు. **కోసిగిలో**ని ఎపిజిబి ముందు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి రాముడు, రైతుసంఘం నాయకులు వీరేష్, హనుమంతు, గోపాల్, చిన్నన్న, నూర్ బాషా, రామాంజనేయులు, వీరేష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లోని ఎపిజిబి ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు, ఎం.గిరిబాబు, సురక్షకుమార్, చందు, రామన్న, రాజు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో ధర్నా చేపడుతున్న నాయకులు

నేటి నుంచి కాల్వబుగ్గలో శివరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రముఖ శైవ క్షేత్రమైన కాల్వబుగ్గలో శివరాత్రి ఉత్సవాలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. మంగళవారం రాత్రి 8 గంటలకు కాల్వ గ్రామంలో నుండి ఉత్సవ మూర్తులు వరప్రయాణం ద్వారాబుధవారం కాల్వబుగ్గకు చేరుకుంటారు. మహాశివరాత్రి సందర్భంగా జాగరణ కార్యక్రమం నిర్వహిస్తారు.గురువారం తెల్లవారుజామున ఉదయం నాలుగు గంటల సమయంలో స్వామి వార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. అదే రోజు ఉదయం సింహవాహన సేవ, సాయంత్రం నంది వాహన సేవ ప్రభోత్సవం నిర్వహిస్తారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు రథోత్సవం, మార్చి ఒకటిన శనివారం ఉదయం వసంతోత్సవం సాయంత్రం పారువేట నిర్వహిస్తారు. మార్చి 2 ఆదివారం ఉత్సవమూర్తులు కాల్వ గ్రామానికి తిరిగి ప్రయాణమై వెళ్తారు. ఈ సందర్భంగా దేవాలయ ఇఒ టి.మద్దిలేటి మాట్లాడుతూ మహశివరాత్రి వేడుకలను ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వార్ల కృపను పొందాలని ఆయన కోరారు.

శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

టిటిడి బోర్డు మెంబర్ , నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ కర్నూలు డిఎస్‌పి బాబు ప్రసాద్, ఇఒ మద్దిలేటి ఉత్సవ కమిటీ చైర్మన్ నారాయణ టిడిపి మండల సీనియర్ నాయకులు పిఎస్ సుధాకర్ రెడ్డి కాల్వబుగ్గలో శివరాత్రి ఏర్పాట్లను పరిశీలన చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని డిఎస్‌పి పేర్కొన్నారు.

ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

'వాటర్ షెడ్'ను వినియోగించుకోవాలి : పిఐ

ప్రజాశక్తి - హాలహర్వి

వాటర్ షెడ్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఐ వలీ బేగ్ కోరారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన-వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్ 2.0లో భాగమైన వాటర్‌షెడ్ యాత్ర అవుట్‌రీచ్‌ను హాలహర్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని హాలహర్వి, బాపురం, మాచనూరు గ్రామాల్లో వాటర్ షెడ్ పథకం జరుగుతుందని, ఇప్పటిదాకా రైతులకు 84 ఆయిల్ ఇంజిన్లు, తైవాన్ స్ప్రేర్లు, టార్పాలిన్లు 58, పైపులైన్లు 3, ట్రాక్టర్ పనిముట్లు 10 ఇచ్చినట్లు తెలిపారు. జెఇ పురుషోత్తం రెడ్డి, టిఎ గోవిందప్ప, రమేష్, సర్పంచి మల్లికార్జున, వాటర్ షెడ్ చైర్మన్లు ముక్కాన్ గౌడ్, కుబేర పాల్గొన్నారు.

శివరాత్రికి ఎరిగేరి ముస్తాబు

ప్రజాశక్తి - కౌతాళం

మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని ఎరిగేరి గ్రామం ముస్తాబయింది. మూడు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు గ్రామమంతా విద్యుద్దీపాల అలంకరణతో వెలిగిపోతోంది. గ్రామానికి సమీపంలో కొండపై వెలసిన శ్రీపులి కొట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో, గ్రామస్తుల సమక్షంలో పల్లకి మహోత్సవం వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు.

రహదారి అధ్వానం

- కంకర తేలి రాకపోకలకు ఇబ్బందులు
- బేతపల్లి రహదారికి మోక్షమెప్పుడో..?

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని బేతపల్లి రహదారి అధ్వానంగా ఉంది. కంకర తేలి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారికి మోక్షమెప్పుడు కలుగుతోందనని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.

దేశానికి పట్టుకొమ్మలు గ్రామ సీమలు అన్న గాంధీ కన్న కలలు కలగానే మిగిలి పోతున్నాయి. పాలకులు మారుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి నోచుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో గ్రామీణ ప్రాంత రోడ్లు మారడం లేదు. మండలంలోని బేతపల్లి గ్రామ రహదారి కంకర తేలి అధ్వానంగా మారడంతో గ్రామస్తులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కోటకొండ గ్రామ బస్ స్టేషన్ నుంచి బేతపల్లి గ్రామానికి 4 కిలోమీటర్ల దూరంలోని రహదారి గుంతలమయమై, కంకర తేలి ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మోటారు సైకిళ్లపై వెళ్లే వారు ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఐదు ఏళ్లకోసారి వచ్చే ఎన్నికల సమయంలో మాత్రం రహదారి నిర్మాణం చేపడతామని ఓట్లు వేయించుకుంటున్నారు. తప్ప రహదారి అభివృద్ధికి మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అత్యవసర సమయాల్లో అనారోగ్యానికి గురైన, గ్రామస్తులు గర్భిణులు, బాలింతలు వైద్య సేవలకు కోడుమూరు, కర్నూలుకు వెళ్లాలంటే అవస్థలకు గురవుతున్నారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులు మార్కెట్లకు వేసుకుని వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు ఆ గ్రామ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖాధికారులు, పాలకులు స్పందించి రహదారి అభివృద్ధికి కృషి చేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

కంకర తేలి అధ్వానంగా ఉన్న రహదారి

కలెక్టర్‌తో మాట్లాడుతున్న నాయకులు

'మిరప'కు పంట బీమా వర్తింపజేయాలి : టిడిపి

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలో మిరప సాగు చేసిన రైతులకు పంట బీమా వర్తింపజేయాలని టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు చైర్మన్ టిప్పు సుల్తాన్, టిడిపి సీనియర్ నాయకులు సాయిబాబా కోరారు. మంగళవారం కలెక్టర్ రంజిత్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో పత్తి పంట తర్వాత అత్యధికంగా సాగయిన పంట మిరప అని తెలిపారు. ఈఏడాది వాతావరణం మార్పుల వల్ల మిరప పంటలో 90 శాతం తాలు కాయలు (తెల్ల కాయలు) వచ్చాయని, దిగుబడులు తగ్గి రైతులకు నష్టాలు వచ్చాయని చెప్పారు. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు అప్పుల పాలయ్యారని తెలిపారు. రైతులను ఆదుకోవడానికి ఉద్యానవన అధికారులతో సమగ్రంగా సమాచారాన్ని సేకరించి పంట బీమా వర్తించేలా కృషి చేయాలని కోరారు. తెలుగు రైతు రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు అడివప్ప గౌడ్, అల్లూరి వెంకటపతి రాజు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూకు 372 మంది హాజరు

ప్రజాశక్తి - నందవరం

బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూకు 372 మంది హాజరైనట్లు ఎంపిడిఒ పుల్లయ్య తెలిపారు. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం నందవరం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. నందవరం కెనరా బ్యాంకు, నాగలదిన్నె ఎపిజిబి, ఎమ్మిగనూరు ఎడిబి, మంత్రాలయం ఎస్‌బిఐ, దైవందిన్నె ఎపిజిబి బ్యాంకు అధికారులు, వారి బ్యాంకులకు సంబంధించిన ఖాతాదారులకు ఎంపిడిఒ పుల్లయ్య ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పుల్లయ్య మాట్లాడారు. సబ్సిడీ రుణాల కోసం మండలంలోని వివిధ గ్రామాల నుంచి 528 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇంటర్వ్యూలో 372 మంది పాల్గొన్నారని చెప్పారు.

అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు

నందవరం మేజర్ పంచాయతీలో బీసీ కార్పొరేషన్ అభ్యర్థులు ఇంటర్వ్యూలో ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు అభ్యర్థులకు సమాచారం ఇచ్చారు. 9 గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయానికి అభ్యర్థులు వచ్చారు. అధికారులు మాత్రం సమయపాలన పాటించకుండా 1.30 గంటలకు ఇంటర్వ్యూ ప్రారంభించారు. అధికారుల రాక కోసం అభ్యర్థులు 3 గంటల పాటు పాడిగాపులు కాశారు. ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ ఐదుగురు మహిళా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి, భోజనం తర్వాత ఇంటర్వ్యూ చేస్తామని చెప్పడంతో అభ్యర్థులు అసహనానికి గురయ్యారు. 'మీ కోసం ఉదయం నుంచి ఎదురు చూశాం. కొంతమందినైనా ఇంటర్వ్యూ చేయండి' అని తెలిపారు. అధికారులు మాత్రం వారిని ఏమాత్రం పట్టించుకోకుండా 2 గంటలకు భోజనానికి వెళ్లిపోయారు. అధికారుల తీరు పట్ల అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీల అభ్యర్థుల ఇంటర్వ్యూలు ఒక గంటకే తూతూమంత్రంగా ముగిసింది. మేజర్ పంచాయతీలో మాత్రం 1.30 గంటలకు ప్రారంభమైంది. ప్రారంభమైన అరగంటకే భోజన విరామాన్ని ప్రకటించడం అధికారుల సమయపాలనకు నిదర్శనం.

ఇంటర్వ్యూలో విసుగు చెంది అధికారులను వేడుకుంటున్న అభ్యర్థులు

నాటుసారా విక్రయం నేరం

- ఎక్సైజ్ సిఐ సైదుల్

ప్రజాశక్తి - ఆదోని

ధ్వంసం చేస్తున్న పోలీసులు

నాటుసారా తయారు చేసినా, విక్రయించినా చట్ట రీత్యా నేరమని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సైదుల్ తెలిపారు. మంగళవారం ఆదోని శివారు రణమండల కొండ ల్లో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించి సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాటు సారా సేవించడం వల్ల ఆరోగ్యపరంగా చాలా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రజారోగ్యానికి హానికరమైన నాటు సారాను ప్రభుత్వం నిషేధించిందని చెప్పారు. ప్రభుత్వం నవోదయం 2.0ను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రణమండల కొండల్లో 400 లీటర్ల ఘాటైన బెల్లం ఊటను ధ్వంసం చేసి 15 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆదోనిలోని వాల్మీకి నగర్‌కు చెందిన బోయ కార్తీక్‌పై కేసు నమోదు చేశామని చెప్పారు. ఇప్పటికే బెల్లం వ్యాపారులకు కౌన్సెలింగ్ ఇచ్చి 5 కిలోల కంటే ఎక్కువ ఇవ్వరాదని సూచించామన్నారు. నలుగురు మహిళలపై బైండోవర్ చేసి మరోసారి సారా కేసు నమోదయితే రూ.2 లక్షల జరిమానా విధిస్తామని కౌన్సెలింగ్ ఇచ్చినట్లు వివరించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

ప్రజాశక్తి - హాలహర్వి

ప్యాడ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

హాలహర్వి కెజిబివిలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మైనా మాట్లాడుతూ... ప్రతేడాది పరీక్ష ప్యాడ్లను ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

ప్రతి ఇంటికీ వ్యక్తిగత మురుగుదొడ్లు తప్పనిసరి

- ఎంపిడిఒ అల్లా బకాష్

ప్రజాశక్తి - చిప్పగిరి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ అల్లా బకాష్

ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఇంటికీ వ్యక్తిగత మురుగుదొడ్లు తప్పనిసరిగా ఉండాలని, గ్రామాల్లో విధులు నిర్వర్తించే అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ అల్లా బకాష్ ఆదేశించారు. మంగళవారం మండల కార్యాలయంలో ఇఒఆర్‌డి బాలన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో, హౌసింగ్ అధికారులతో, ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో వ్యక్తిగత మురుగుదొడ్లు నిర్మించేందుకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజలు నిర్మించుకునేలా కృషి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆదేశించిన సర్వేలను సకాలంలో చేయలేని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉపాధి చేసుకునే కూలీల శాతం రోజురోజుకు పెరగాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఫారంపాండ్స్ పనులు చేపట్టాలన్నారు. వీధుల్లో మురుగునీరు ఉంటే వీధి చివరన ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మల్లికార్జున్‌రెడ్డి, ఎపిఒ జుబేర్ అహ్మద్, హౌసింగ్ ఎఇ భవ్య పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు 27న ఇంటర్వ్యూ : ఎంపిడిఒ

ప్రజాశక్తి - మంత్రాలయం

బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల చేసుకున్న వారికి ఈనెల 27న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శోభారాణి తెలిపారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. స్వయం ఉపాధి కోసం యువతకు ప్రభుత్వం నుంచి అందించే రాయితీ రుణాలు బ్యాంకుల నుంచి పొందేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 27న ఎంపిడిఒ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన ఉంటుందని చెప్పారు. ఇందులో భాగంగానే బ్యాంకుల మేనేజర్లతో కూడా సమావేశం ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ మణిమంజరి

ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఎపి మోడల్ స్కూల్‌లో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన ఆరు రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ మంగళవారం ముగిసింది. భౌతిక, శారీరక అభివృద్ధి, మేధో మదన అభివృద్ధి, సామాజిక, భావోద్వేగ, నైతిక అభివృద్ధి, భాషా, అక్షరాస్యత సౌందర్యం, సాంస్కృతిక అభివృద్ధి అనే ఐదు అంశాలపై ఈ ఆరు రోజుల శిక్షణలో డిఆర్‌పిలు గోవర్ధన్ నాయుడు, ఎల్లా నాగరాజు, షఫీవుల్లా బోధించారు. ఈ అంశాలను పిల్లల్లో ఏ విధంగా అభివృద్ధి చేయాలనే విషయాలను కృత్యాల ద్వారా కూడా వివరించారు. చివరి రోజు నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిడిఒ మణిమంజరి హాజరై శిక్షణలోని అంశాలను పిల్లల్లో అభివృద్ధి పరిచి అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని తెలిపారు. ఎంఇఒలు రామాంజనేయులు, నీలకంఠ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జరీనా, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

'ఆదోనిని అభివృద్ధి చేయాలి'

ప్రజాశక్తి - ఆదోని

కలెక్టర్‌ను కలిసిన గుడిసె ఆది కృష్ణమ్మ

అభివృద్ధిలో వెనుకబడిన ఆదోని వైపు దృష్టి సారించి ప్రగతికి చేయూతనివ్వాలని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ కోరారు. మంగళవారం కలెక్టర్ రంజిత్ బాషాను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోనిలో ప్రధానంగా రోడ్ల వెడల్పు, ట్రాఫిక్ సమస్య వేధిస్తోందని తెలిపారు. వేసవిలో ఏర్పడే తాగునీటి సమస్య గురించి విన్నవించారు. ఆదోనిని నాలుగు మండలాలుగా విభజించి అభివృద్ధికి నిధులు కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నాగనాథనల్లి రవి, రాఘవరెడ్డి చిరంజీవి, కుప్పగల్ హనుమంతు ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై సబ్ కలెక్టర్ ఆగ్రహం

ప్రజాశక్తి - మంత్రాలయం

ఇసుక అక్రమ రవాణాపై ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక తుంగభద్ర నదీతీరంలో పర్యటించారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేయాలని తహశీల్దార్ ఎస్.రవికి, సిఐ రామాంజులుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానంతో అక్రమార్కులు ప్రభుత్వ పనుల పేరుతో అనుమతులు తీసుకొని తుంగభద్ర నదిలో రాత్రి వేళల్లో కూడా దందా చేస్తున్నారని తెలిసిందన్నారు. కొందరు దళారులు అక్రమంగా ఇసుక తవ్వి పక్కదారి పట్టించి ట్రాక్టర్ రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు అమ్ముకుంటున్నారని, అడ్డుకట్ట వేయాలని సూచించారు.

దొంగతనం కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి - ఆలూరు

మండలంలోని మొలగవల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో దొంగతనానికి పాల్పడిన అనంతపురం వాసి సరవ భాస్కరచారికి ఆలూరు కోర్టు మంగళవారం రూ.5 వేలు జరిమానా, ఏడాది జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 4, 2024న మొలగవల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం తాళం పగులకొట్టి అక్రమంగా ప్రవేశించి ఎల్ఇడి టీవీ, వాషింగ్ మిషన్, ప్రెజర్ కుక్కర్, కిట్, మాయిశ్చరైజర్ మిషన్, ఎల్ఇడి బల్బులు దొంగలించినట్లు తెలిపారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. అనంతపురం జిల్లాకు చెందిన సరవ భాస్కర్ ఆచారిని గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. మంగళవారం ఆలూరు కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయగా జడ్జి విచారించి నిందితునికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించినట్లు చెప్పారు.

'బీసీ' దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలో బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎంపిడిఒ సుబ్బరాజు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్లు హాల్వి, ఉరుకుంద, బదినేహాల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉరుకుంద, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్, కెనరా బ్యాంకు ఆనంద రెడ్డి, గోపీనాథ్, ధనుంజయ, రామకృష్ణ, రవికుమార్, సద్దాం అలీ దరఖాస్తుదారులకు యూనిట్లపై ప్రశ్నలు వేసి తెలుసుకున్నారు. బ్యాంకు పరిధిలోని 51 యూనిట్లకు గాను 533 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇఒఆర్‌డి యోగేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ సత్యన్న, కంప్యూటర్ ఆపరేటర్ సలీం బాషా పాల్గొన్నారు.

మృతదేహం అప్పగించాలి

- ఆస్పత్రి ఎదుట బంధువుల నిరసన

ప్రజాశక్తి - ఆదోని

మృతదేహం ఇవ్వాలని కోరినా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇబ్బందులు పడుతున్నామని, న్యాయం చేయాలని మృతుని బంధువులు ఆందోళన చేపట్టారు. మంగళవారం ఆదోని ప్రభుత్వాస్పత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వారికి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ దేవిశెట్టి ప్రకాష్ సంఘీభావం తెలిపారు. బంధువుల వివరాల మేరకు... మద్దికెర గ్రామానికి చెందిన నెట్టేకంటయ్య మృతదేహం ఆస్పరి మండలం ముత్తుకూరు గ్రామ సమీపంలో పోలీసులకు దొరికింది. అప్పటికే మృతదేహం కుళ్లి ఉండడంతో పోస్టుమార్టం నిమిత్తం ఆస్పరి పోలీసులు ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతదేహం కుళ్లి ఉందని, కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించాలని విధుల్లో ఉన్న వైద్యులు అనిల్ చెప్పారు. అక్కడికి తరలించేందుకు స్తోమత లేక ఆదోనిలోనే ఉంచారు. మంగళవారం కూడా పోస్టుమార్టం నిర్వహించకపోవడంతో వైద్యుల పట్ల మృతుని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. ఆదోని ఆస్పత్రి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఆస్పత్రి ఎదుట ఉన్న రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ దేవి శెట్టి ప్రకాష్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచి వెంటనే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని అప్పగించాలని వైద్యులతో మాట్లాడారు. వైద్యులు స్పందించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

ప్రభుత్వాస్పత్రి వద్ద రోడ్డుపై నిరసన చేపడుతున్న బంధువులు

ప్రయివేట్ పరం కాకుండా అడ్డుకుందాం

ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న ప్రభుత్వాస్పత్రిని ప్రయివేట్ పరం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వాస్పత్రిగా ఉన్న ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ప్రయివేట్ అయితే సేవలందని పరిస్థితి వస్తుందని తెలిపారు. 350 పడకలు ఉన్న ఆస్పత్రిని ప్రయివేట్ పరం కాకుండా ఎమ్మెల్యే ప్రయత్నించాలని చెప్పారు. విషయాన్ని అసెంబ్లీలో ఎమ్మెల్యే పార్థసారథి ఆస్పత్రి సమస్యను లేవనెత్తకపోవడం శోచనీయమన్నారు. సుమారు రూ.450 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల ఆగిందని, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి ఎందుకు తీసుకెళ్లడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు.

దూపాడు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి

కలెక్టరేట్ఎదుట సిపిఎం నిరసన ,కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కల్లూరు మండలంలోని దూపాడు గ్రామంలోని కెవిసుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ అశోక ఇంజనీరింగ్ ఉమెన్స్ కాలేజీల డ్రెయినేజీ, మురుగునీరు హంద్రీనదిలో కలవడం ద్వారా తాగునీరు కలుషితమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ కల్లూరు మండలం కార్యదర్శి ఎ.కృష్ణ, కల్లూరు మండల నాయకులు కె. మధు లు అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని దూపాడు గ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం కల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో దూపాడు గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ నాయకత్వంతో వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలో జి.రామకృష్ణ , తదితరులు

వారు మాట్లాడుతూ కెవి.సుబ్బారెడ్డి, అశోక ఇంజనీరింగ్ కాలేజీల్లో దాదాపు 3,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. కాలేజీలోని టాయిలెట్స్ బాత్రూమ్స్‌ల మురుగునీరు పెద్ద పైపుల ద్వారా పక్కనే ఉన్న హంద్రీ నదిలోకి కలపడం వలన తాగునీరు కలుషిత మవుతున్నాయన్నారు. అక్కడే రింగు బావుల ఉన్నాయని, ఆ రింగు బావుల నుండి దూపాడు గ్రామానికి తాగునీరు అందిస్తున్నారన్నారు. మురుగునీరు రింగు బావిలో చేరి కలుషితమైన తాగునీటిని గ్రామానికి అందించడం ద్వారా గ్రామంలోని ప్రజలు వాంతులు, విరోచనాలు, జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలేజీ యాజమాన్యానికి అనేకసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. పంచాయతీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గ్రామస్తుల ఆరోగ్యానికి కాపాడేందుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్తులతో కలిసి ఎంపిడిఒ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. చంద్రశేఖర్, నారాయణ, గాలెన్న, ఈశ్వర్, గోపాల్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి ఇస్తున్న ఎపి ఉద్యోగ ఐకాస నాయకులు

జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి వెంటనే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని ఎపి ఉద్యోగ ఐకాస 21 చైర్మన్ విసిహెచ్ వెంగళ్ రెడ్డి జిల్లా కలెక్టరును కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషను ఎపి ఉద్యోగ ఐకాస జిల్లా నేతలు కలిసి పని సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వెంగల్ రెడ్డి మాట్లాడుతూ ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఫండ్ మీటింగు కూడా ఏర్పాటు చేయలన్నారు, మార్చిలో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఎంసి కాశన్న, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లీలావతి, బంగారి, వెటర్నరీ ఫెడరేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రభుత్వ నాలుగు తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, నగర కార్యవర్గం, సాయిరాం, రాఘవేంద్ర, చలపతి, మునీర్ అహ్మద్, మద్దయ్య పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

-చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

-జిల్లాస్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీల ప్రారంభంలో డాక్టర్ శంకర శర్మ

ప్రజాశక్తి-కర్నూలు జిల్లాపరిషత్

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగినప్పుడే జీవితంలో ఎదిగే అవకాశం ఉంటుందని, ఇలాంటి అవకాశం క్రీడల్లో మాత్రమే లభిస్తుందని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదా నంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు ,ప్రముఖ న్యాయ వాది, క్రీడ దాత శ్రీధర్ రెడ్డి , ఫెన్సింగ్ క్రీడా శిక్షకుడు మహేశ్వరరావు ,మహేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ఒలంపిక్

జిల్లాస్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీల ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర శర్మ

ఆట అయిన ఫెన్సింగ్ క్రీడను కర్నూలు నగరంలో క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని చెప్పారు. ఫెన్సింగ్ క్రీడలో డిజిటల్ టెక్నాలజీ మిళితమై ఉందన్నారు. ఈ క్రీడలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ప్రతిభ ఉన్న వారు మాత్రమే ఈ క్రీడలో రాణించ గలరని, ఈ క్రీడలో పాల్గొనడం వల్ల ఏకాగ్రత, మెడిటేషన్ వంటి ఆరోగ్యానికి ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయని వివరించారు. మనసులో ఎలాంటి ఇతర ఆలో చనలు లేనివారే క్రీడల్లో రాణిస్తారని అన్నారు. క్రీడాకారులు విజయానికి పొంగిపోవద్దని, ఓటమికి నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు ఓటమి నుంచి విజయం దిశగా అడుగులు వేయాలన్నారు. గర్వం, అహంకారం ఉంటే జీవితంలో ఎదిగే అవకాశం ఉండదని, ఈ విష యాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలని చెప్పారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒబే సిటీని తరిమి కొట్టాలని పిలుపు నివ్వడం జరిగిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కర్నూలు నగరంలో క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని డాక్టర్ శంకర్ శర్మ వెల్లడించారు.

వృత్తి విద్యలో భాగమే పరిశ్రమల సందర్శన

ప్రధానోపాధ్యాయులు ఎం. లీలావతి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ నవీన యుగంలో వృత్తి విద్యను అభ్యసించే విద్యార్థులకు పరిశ్రమల సందర్శన ఎంతో అవసరమని ఉలిందకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.లీలావతి అన్నారు. పాఠశాలలో వత్తి విద్యా శిక్షకులు రెడ్డిపోగు మోజస్, కుమార్ నాయక్ లతో శిక్షణ తీసుకున్న పదవ తరగతి విద్యార్థులు 80 మంది మంగళవారం ఇండస్ట్రియల్ విజిటింగ్‌లో భాగంగా ప్రాస్పర్ సాఫ్ట్‌వేర్ కంపెనీని సందర్శించారు. కంపెనీ మేనేజర్ విద్యార్థులకు కంపెనీ ప్రొఫైల్, అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, లేటెస్ట్ ట్రెండ్స్ గురించి వివరించారు. ఈ సందర్శనలో తాము అమూల్యమైన సంగతులను నేర్చుకున్నామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ నాయక్, రమేష్, అనురాధ పాల్గొన్నారు.

సమస్య పట్టని పంచాయతీ సెక్రెటరి

ప్రజాశక్తి-పత్తికొండ

తాగునీరు పైప్ లైన్ లీకేజీ, డ్రెయినేజీ నీళ్లు రోడ్లపై పారుతున్నా పంచాయతీ సెక్రెటరీ పట్టించుకోవడంలేదని జూటూరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంజీవరాయుడుస్వామి, ఆంజనేయ స్వామి, సుంకులమ్మ దేవాలయాల ముందు మురుగు నీరు ప్రవహిస్తూ ప్రధాన రహదారి దగ్గర నిలిచి దుర్వాసన వెదజల్లుతూ ప్రయాణికులకు, స్థానికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సెక్రెటరీకి ఎన్నిసార్లు విన్నవించినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. వారానికి ఒక్కసారి

తాగునీరు సరఫరా చేస్తున్నారని, బోర్లు చెడిపోయి సక్రమంగా నీరు రావడంలేదని, బోర్లు చెడిపోయిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో తాగునీరు కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

తూతూ మంత్రంగా బిసి కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలో బిసి రుణాలకోసం మంగళవారం ఎంపిడిఒ రానెమ్మ ఇంటర్వ్యూలు తూతూ మంత్రంగా నిర్వహించారు. సుమారు 622 మంది దరఖాస్తు చేసుకొన్నారు. మంగళవారం కొత్తకోట ఎబిజిబి,సి బెళగల్ కెనరా బ్యాంకు, సిబెళగల్ ఎపిజిబి, పోలకల్ ఎపిజిబి మేనేజర్లు అమిత్ కుమార్, శ్రీనివాసులు, మల్లికార్జున రెడ్డిలు పాల్గొని దరఖాస్తుల పరిశీలన చేశారు. ఈ రుణాలు రాజకీయంగా రహస్య ఒప్పందాలు అయ్యాయని వినిపిస్తున్న వార్తలతో కేవలం 215 మంది అభ్యర్థులు మాత్రమే హాజరు అయినట్లు రికార్డులు తెలిపాయి. దీంతో చాలా మంది ఆశావహులు అనాసక్తి చూపినట్లు తెలిసింది. ఏది ఏమైనా నిరుద్యోగ యువత కోసం ఉపాధి పొందెందుకు ఈ కార్పొరేషన్ రుణాలు వరమని అర్హులకు అందేలా పారదర్శకత చూపాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ప్రజా సంఘాలు, పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

యూనివర్సిటీ పోటీలకు ఆర్‌యు హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల హ్యాండ్ బాల్ పురుషుల పోటీలు 27 ఫిబ్రవరి నుంచి మార్చ్ 3 వరకు పెరియార్ యూనివర్సిటీ సేలం తమిళనాడులో జరిగె పోటీలలో విశ్వవిద్యాలయ జట్టు పాల్గొంటుందని రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ కిశోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ వెంకటేష్ బసవరావు క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఉపకులపతి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి ప్రతిభ కనబరిచి యూనివర్సిటీకి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ బోయ విజయ్ కుమార్ నాయుడు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ కెవి శివ కిషోర్, యూనివర్సిటీ జట్టు కోచ్ ప్రభాకర్, దుర్గ పాల్గొన్నారు.

జట్టు వివరాలు: అభినయ్, రోహిత్, బాలు ఆర్‌యు కాలేజ్, హర్షవర్ధన్, రామకృష్ణ, నరేంద్ర సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్ కర్నూలు ఎస్ రాజు శ్రీలక్ష్మి కాలేజ్, సాహిల్, రియాజ్, షేక్షావలి ఉస్మానియా డిగ్రీ కాలేజ్, ఎస్ వహీద్, ఎ.జగదీష్ కర్నూల్ డిగ్రీ కాలేజ్ , రహంతుల్లా, ఆత్మకూర్ కాలేజ్ విద్యార్థులు ఉన్నారు.

తెగిన విద్యుత్ తీగలు-పొంచివున్న ప్రమాదం

-అవస్థలు పడుతున్న రైతులు

-పంటలు ఎండిపోతున్నా పట్టని అధికారులు

ప్రజాశక్తి- క్రిష్ణగిరి

ప్రజల ప్రాణాలు అంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యం. క్రిష్ణగిరి మండలం సంగాల, చుంచుఎర్రగుడి, ఎరుకల చెరువు, పెనుమాడ గ్రామానికి చెందిన రైతులు దాదాపు 250 విద్యుత్ మోటర్లు ఈ లైన్ ఆగవేలి ఫీడర్‌కింద కలిగి ఉన్నారు. విద్యుత్తు లైను తెగిపోయి రెండు రోజులు అవుతున్నా సంబంధించిన అధికారులకు రైతులు సమాచారం ఇచ్చినా ఎటువంటి చలనం లేదని రైతులు వాపోతున్నారు. ఆ విద్యుత్ స్తంభం వైర్ తెగిపోయి వేలాడి ఉండడంతో మోటర్లు నిలిచిపోయి

రైతుల అవస్థలు పడుతున్నారు. పంటలు ఎండిపోతున్నాయని ఆ విద్యుత్ స్తంభానికి చుట్టుపక్కల కంప చెట్లు తీగలు అమలుకొని కరెంటు వైర్ల మీదికి వెళ్లినా పట్టీపట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఎప్పుడూ ఎవరు అలా వెళ్తారో అనే భయంతోనే బిక్కుబిక్కు మంటున్నారు. ఎన్ని సార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా ఏదో ఒకటి చెప్పి తప్పించుకుంటూన్నారు. సమస్యను పరిష్కారం చూడడం లేదని నాలుగు గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. ఇది నిర్లక్ష్యమా ? లెక్కలేనితనమా ? అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మార్కెట్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

సెక్రెటరీ కార్నొలిస్

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ వ్యవసాయ మార్కెట్ అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని పత్తికొండ సెక్రెటరీ కార్నొలిస్ అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ప్రజాశక్తితో సెక్రెటరీ కార్నొలిస్ మాట్లాడుతూ తాను 2022 సంవత్సరంలో పత్తికొండ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. గత మూడు సంవత్సరాల కాలం నుండి పత్తికొండ మార్కెట్ రుసుం నిర్దేశిత టార్గెట్ పూర్తి చేసి జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. మార్కెట్ యార్డ్ లోని సెస్సు, చెక్‌పోస్ట్‌లు ద్వారా 2021-22లో 51 లక్షలు గాను 60 చేశాం. 2022-23లో రూ.62 లక్షలు గాను 67 చేసా, 2023-24 లో రూ.75 లక్షలు టార్గెట్ పూర్తి చేశామని తెలిపారు. 2024-25 ఫిబ్రవరి నాటికి రూ.82 లక్షలు టార్గెట్ పూర్తి చేశామని అన్నారు. సంవత్సరపు ముగింపు మార్చిలో 3 లక్షలు టార్గెట్ పెట్టుకొని సెస్సు వసూలు చేస్తామన్నారు. మార్కెట్ అభివృద్ధి చేయడానికి ఎవరైనా ముందుకు వస్తే మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రైతు సంక్షేమం కోసమే మా వంతు కృషి చేస్తామని తెలిపారు.

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సమీక్ష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ మార్చి 17 నుండి 31 వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు, మార్చి 17 నుండి 28 వరకు జరిగే పదవ తరగతి ఓపెన్ పరీక్షలకు, మార్చి 3 నుండి మార్చి 15 వ తేది వరకు జరిగే ఇంటర్మీడియేట్ ఓపెన్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదన్నారు. జిల్లాకు సంబంధించి అన్నిటికీ కలిపి 172 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. అందులో 40,776 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్స్ దగర ఆర్మ్డ్ గార్డ్సని ఏర్పాటు చేయాలని, పేపర్ డిస్ట్రిబ్యూషన్‌కు ఎస్కార్ట్‌తో వెళ్లాలని, పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని, పరీక్షా కేంద్రంలో తాగు నీటి వసతి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఒ సి.వెంకటనారాయణమ్మ, పరీక్షలు విభాగం అసిస్టెంట్ కమిషనర్ చంద్ర భూషణ్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

మాట్లాడుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు

జిజి హెచ్‌లో మందుల కొరత రానివ్వం

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆస్పత్రిలో మందుల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని క్యాజువాలిటీ, అత్యవసర విభాగాలలో పర్యటించి మందుల కొరతపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలోని పలు రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ. .క్యాజువాలిటీ ఎమర్జెన్సీ విభాగాలలో మందుల కొరత లేదని, ఎమర్జెన్సీ మెడిసిన్ కొరకు దానికి సంబంధించిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నామన్నారు. పేషంట్‌కు అవసరమైన మందులు ఇవ్వడానికి ఆసుపత్రి నందు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కొన్ని మందు లేని వాటిపై లోకల్ పర్చేజ్‌లో మందులన్ని కొనుగోలు చేశామన్నారు. ఆసు పత్రిలో మెరుగైన వైద్య సేవలు రోగులు క్షత గాత్రులు అత్యవసర విభాగానికి వస్తే వారిని ఎక్స్‌రే, స్కానింగ్కు తీసు కెళ్లేందుకు స్ట్రెచర్లు అందు బాటులో ఉన్నా యని అన్నారు. ఎవరైనా బయటికి రాస్తే వారిపై చర్యలు తీసు కుంటామని హెచ్చ రించారు. రోగులు ఏమన్నా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే దానికి వెంటనే పరిష్క రిస్తామని అన్నారు.



పల్లకిని ఊరేగింపుగా తీసుకొని వెళ్తున్న బోయిలు

రుద్రవరంలో పార్వేట ఉత్సవ పల్లకి

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలో అహెూబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉత్సవ మూర్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామంలోని శివాలయం వీధి ,మెయిన్ బజార్, అమ్మవారు శాల, తెలుపులపై కొలువుదీరిన జ్వాల వరద ప్రహ్లాద స్వాముల ఉత్సవమూర్తులకు భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయా కాలనీలలో పండుగ వాతావరణం నెలకొంది.

మ్యాన్‌హోల్ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల పట్టణంలోని 11వ వార్డు చాంద్ బాడాలో మఠం సందులో అన్నపూర్ణ హోటల్ దగ్గర మూడు కూడళ్ళ రహదారిలో నెలకొన్న మ్యాన్ హోల్‌కు కౌన్సిలర్ మూతను ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు. మ్యాన్‌హోల్‌కు మూత లేక వాహనదారులు, పాదచారులు కింద పడి గాయాల పాలవుతున్నారని, ఆ ప్రాంత రహదారి ఎల్లప్పుడు వ్యాపార సముదాయాలతో, స్కూలుకు వెళ్లే విద్యార్థులతో రద్దీగా ఉంటుందని, కావున ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎస్‌డిపిఐ నాయకులు తెలిపారు. వెంటనే 11వ వార్డు సచివాలయ అధికారులు, కౌన్సిలర్ మూతను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడంతో ఎస్‌డిపిఐ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - చాగలమర్రి

పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే నాణ్యమైన విత్తనాలతోపాటు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ తెలిపారు. మంగళవారం మండలం లోని చింతలచెరువు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న, సజ్జ పంటలలో పాటించవలసిన సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు విశిష్ట సంఖ్య యొక్క ఆవశ్యకత గురించి తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకముకు రైతు విశిష్ట సంఖ్యనే ఆధారం కనుక సొంత పొలం కలిగిన ప్రతి రైతు మీ పొలం కలిగిన రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పంట నమోదు ప్రక్రియలో మండలంలో చింతలచెరువు గ్రామం వెనుకంజలో ఉన్నందున త్వరితగతిన రైతులు పంట నమోదు చేసుకోవాలని, ఈ పంట నమోదు మరియు ఈ కె.వై.సి కొరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మార్చి 3 వ తేదీ చివరి తేదీ కనుక అందరు రైతులు గమనించి ఈ పంట నమోదు, ఈ కె.వై.సి చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ,ఉద్యాన సచివాలయల సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై స్వామిఅమ్మవార్లు

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో మంగళవారం 2వ రోజు ఉదయం సూర్యప్రభ వాహనంపై స్వామిఅమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి సింహ వాహనంపై శ్రీ కామేశ్వరి దేవీ సమేత మహానందీశ్వరులు క్షేత్రమాడ వీధుల గుండా పంచాక్షరి మంత్రల నడుమ గ్రామోత్సవంగా విహరించారు. దేవస్థానం లోపల, నాలుగు మాడవీధుల్లో క్షేత్రబలి, కాలపూజలు, ఉత్సవాది జపానుష్ఠానములు, మూలమూర్తులకు, పరివార దేవతలకు ప్రత్యేక కైంకర్యాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒ నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ధాతలు, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులు

ఉపకార వేతనాలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ఇల్లూరు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదు మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు సోమశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఐదు మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతన పరీక్షలో తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ పరీక్షలో ఏకంగా ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించి స్కూల్ ఖ్యాతిని మరింత పెంచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాధ్యాపకులు సోమశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. ఎంపికైన 8వ తరగతి విద్యార్థులు జ్యోతి, సుజిత, జగన్, యాసిన్ భాష, దుగ్గి సంపత్‌లకు ఇంటర్ చదువు ముగిసే వరకు నాలుగేళ్ల పాటు ప్రతి సంవత్సరం రూ. 12,000 చొప్పున ఉపకార వేతనం లభించనుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు పాండురంగారెడ్డి, కుమార్ బాబు, రామచంద్రారెడ్డి, సుధాకర్, మధుసూదన్ రెడ్డి, సుబ్బరాయుడు, సుధాకర్ రెడ్డి, పినాకపాణి, రాము, రషీదా బేగం, ఆనంద, సుశీల, సురేంద్ర రెడ్డి తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాటాలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాదం నాగశిష్యులు, జిల్లా నాయకులు వెంకటసుబ్బన్నలు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బాలస్వామి, ఎంఎస్‌పి అధ్యక్షులుగా చిట్టెన్నను ఎన్నుకున్నారు. ఎస్‌సి రిజర్వేషన్లను ఎబిసిడిలుగా విభజించే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎస్సీ వర్గీకరణ కోసం కట్టుబడి సుప్రీంకోర్టు ఆదేశాలను త్వరలోనే అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మార్చి 8న 'ఉమెన్ ఎంపవర్మెంట్'పై పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'మహిళా సాధికారత–ఉమెన్స్ డే క్రియేటివ్ కాంటెస్ట్' అంశంపై నిర్వహించే పోటీల పోస్టర్‌ను మంగళవారం రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకష్ణ రెడ్డి, డైరెక్టర్ హేమంత్ రెడ్డి సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఈ సంవత్సరం డిజిటల్ ప్లాట్ ఫామ్‌పై ఉమెన్స్ డే క్రియేటివ్ కాంటెస్ట్ పేరుతో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇన్‌స్టాగ్రామ్ డిజిటల్ పోస్టల్ మేకింగ్, ఇన్‌స్టాగ్రామ్ రీల్ మేకింగ్ (30 టు 60 సెకండ్స్) యూట్యూబ్ వీడియోలు (5 మినిట్స్) అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన వీడియోలు మార్చి ఐదో తారీకు లోపు సబ్మిట్ చేయాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉమెన్స్ డే క్రియేటివ్ కాంటెస్ట్‌లో విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ మంది పాల్గొనాలని కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతి మాట్లాడుతూ ఒక నూతన దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ యు వి ఎస్ కుమార్, డాక్టర్ లలితా సరస్వతి అధ్యాపకులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

వార్డుల్లో ఎన్ఎండి ఫిరోజ్ పర్యటన

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాలలోని 13వ వార్డు నాగులకట్ట, టెక్కె, భరత్ మాత టెంపుల్ వీధి, 20వ వార్డు లలితనగర్‌లలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మంగళవారం పర్యటించారు. ప్రజలు అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీరుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వార్డులలో కుంగిపోయిన కరెంటు స్తంభాలు, వేలాడుతూ కరెంటు తీగలు వీధి దీపాలు లేక రాత్రుల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వర్షం పడితే ఇళ్ల మధ్యలో వర్షపు నీరు నిల్వ ఉండటం, పార్క్ మొత్తం కంపతో నిండిపోవడం, కంప చెట్లు ఏపుగా పెరగడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా సమస్యలను అధికారులతో అక్కడికక్కడే చర్చించి వాటిని త్వరతగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయ్యాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో 13వ వార్డు ఇంచార్జి మధు సాయి , 20 వార్డు ఇంచార్జి సుంకన్న, వెంకటేశ్వర్లు, రాధాకష్ణ, మునియార్ ఖలీల్ , కామిని మల్లికార్జున , దీపక్ రెడ్డి , బాల వీరయ్య ,రుద్ర , 19 వార్డు పొన్నపురం కాలనీ ఇంచార్జి షేక్ మున్న, తోటరామయ్య , రాంరెడ్డి, 41 వ వార్డు టిడిపి నాయకురాలు పద్మ , పావని మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు , ప్రజలు మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్‌కు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గంగారపు మధురోహిత్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రామ కృష్ణయ్య మంగళవారం తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ గతేడాది డిసెంబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు జరిగిన ఎంపిక పరీక్షలో తమ పాఠశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన వారికి ప్రతి సంవత్సరం రూ.12 వేలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ అందిస్తుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థి మధురోహిత్‌ను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

'గీటురాయి' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల

తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో తెలుగు రెండు రాష్ట్రాలలో వెలువడుతున్న 'గీటురాయి' రమజాన్ ప్రత్యేక సంచికను నంద్యాల జమాఅతె ఇస్లామీ కార్యాలయంలో మంగళవారం జమాఅతె ఇస్లామీ హింద్ యూనిట్ అధ్యక్షులు అబ్దుల్ సమద్, జిలా నాజిం సీ.యం జక్రియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సమద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ రంజాను మాసంలో గీటురాయి పత్రిక విలువైన వ్యాసాలు, కథలతో కలర్ ఫుల్‌గా తీర్చదిద్దబడిందన్నారు. రంజాన్ ప్రాశస్త్యం ఈ వ్యాసాల్లో దర్శించవచ్చని తెలిపారు. గీటురాయి వారపత్రిక వెల రు.30, కాపిలకు జి.జైనుల్లా (8985291341)ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జకరియా, జైనుల్లా, అయ్యూబ్, మహిళా నాజిమా అమ్ముత్సలామ్ తదితర మహిళలు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

ఇండస్ట్రీయల్ విజిట్‌కు విద్యార్థులు

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరం ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థిని విద్యార్థులు (9, 10వ తరగతి) అభ్యాసనలో భాగంగా ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన వొకేషనల్ ట్రైనర్ హరి కృష్ణ ఆధ్వర్యంలో రుద్రవరం మండలం ముత్తులూరులో ఉన్న యూనియన్ బ్యాంక్‌ను సందర్శించారు. ఈ క్షేత్ర సందర్శనలో బ్యాంక్ మేనేజర్ న్ సురేష్ విద్యార్థినీ విద్యార్థులకు సేవింగ్ అకౌంట్, కరెంట్ అకౌంట్, క్రాఫ్టు లోన్, ఆన్లైన్ సేవలు, వివిధ సర్టిఫికెట్లు, బ్యాంక్ లావాదేవిలు వివరించారు. ఇందుకు సహకరించిన బ్యాంక్ సేవ సిబ్బంది చాణక్య, చిన్న యాజమాన్యానికి ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర రావు, ఐటీ ట్రైనర్ హరికృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు ఇస్కాన్ అహెూబిలం ఆధ్వర్యంలో పార్వేట మహోత్సవం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఇస్కాన్ అహెూబిలం హరినగరం దగ్గర నేడు అహెూబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ అహెూబిలం ఇంచార్జ్ చంద్రకేశవ దాసు తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు సాయంత్రం 5గంటలకు ఇస్కాన్ భక్తులచే కీర్తనలు, 6 గంటలకు తులసి హారం, 6.45 నిమిషాలకు నరసింహ కీర్తనలు, 7 గంటలకు అతిథులకు సత్కారం, అనంతరం భోజన ప్రసాదం, 7.30 నిమిషాలకు ముఖ్య అతిథులచే ప్రవచనాలు, 8 గంటలకు వీర మోహన్ నాగసానిపల్లి సంగీతం భరత్ కుమార్ సారథ్యంలో సత్యమ్మ తల్లి చాగలమర్రి భజన బృందంచే చెక్కభజన కార్యక్రమం ప్రదర్శన, 12:30 గంటలకు లక్ష్మి నరసింహ స్వామికి ఇస్కాన్ భక్త బృందం వారిచే కీర్తనలు పూలు, దీప హారతులతో ఆహ్వానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 27వ తేదీ ఉదయం 4 గంటలకు మంగళ హారతి 5గంటలకు ఇస్కాన్ భక్త బృందం భక్తుల అంగరంగ వైభవంతో లక్ష్మి నరసింహ స్వామి అహెూబిలం ప్రయాణం సాగుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హరినగరం దగ్గర ముస్తాభవుతున్న ప్రాంగణం



చదువుకు పునాది 'అంగన్‌వాడీలు' : ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

విద్యా బుద్ధులకు పునాది అంగన్‌వాడీ కేంద్రాలు అని ఎంఇఒ సుభాన్ పేర్కొన్నారు. అంగన్వాడీల ఆరు రోజులు శిక్షణలో భాగంగా చివరి రోజు ముఖ్యతిథిగా ఎంఇఒ హాజరై పలు విషయాలను వివరించారు. పిల్లలకు చదువులో పునాది అంగన్వాడీ కేంద్రాల నుంచే మొదలవుతుందన్నారు. పిల్లలకు చదువులో మెలుకువలు నేర్పించాలని అంగన్వాడీలకు సూచించారు. కార్యక్రమంలో శిక్షకులు సత్య నారాయణ, రంగస్వామి, శ్రీనివాసులు, సూపర్వైజర్ శేషమ్మ పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్** : ప్రాథమిక స్థాయి నుండి విద్యా బోధనలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసేందుకే అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజులు శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఎంఇఒ మోహన్ రెడ్డి తెలిపారు. జ్ఞానజ్యోతి శిక్షణ మంగళవారం ముగిసిన సందర్భంగా శిక్షణలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలకు సర్టిఫికెట్స్‌ను ఎంఇఒ అందజేసి మాట్లాడారు. విద్యాభివృద్ధి కోసం అందరం పాటుపడాలని, ప్రాథమిక స్థాయిలో ప్రీస్కూల్ పిల్లలకు నైపుణ్యమైన విద్యను మెలకువలను అవగాహనను కల్పించేలా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణతో ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటలతో విద్యాబోధన ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శిక్షణలో ట్రైనర్స్ రాజశేఖర్, శ్రీనివాసులు, సుదర్శన్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీ టీచర్లే గట్టి పునాది అని ఎంఇఒలు సోమశేఖర్, అబ్రహాంలు పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లకు జ్ఞానజ్యోతిపై డిఆర్‌పిలు వెంకటేశ్వర్ నాయక్, సోమన్న నాగరాజు, రేణుకలు ఐసిడిఎస్ సూపర్వైజర్లు తిప్పమ్మ, రాధమ్మ, ఈశ్వరమ్మల సహకారంతో శిక్షణ ఇచ్చారు. శిక్షణ ఇచ్చిన డిఆర్‌పిలను, ఎంఇఒలను అంగన్వాడీ టీచర్లు శాలువా, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, శోభారాణి, లక్ష్మీదేవి, విజయలక్ష్మి అనూష సంతోష, ఎన్‌కె నాగలక్ష్మి, మధురవాణి, శ్రీదేవి, జ్యోతి, మరియమ్మ, శోభారాణి, సరళ, శ్యామల, పద్మావతి, రాధమ్మ, అరుణ, రమాదేవి, గుల్జార్‌బి, సుబ్బలక్ష్మి, రాధాదేవి, మేరీ, కళావతి, ఆదిలక్ష్మి, సరస్వతి, నారాయణమ్మ, రామతులసి, మల్లేశ్వరి, కే లక్ష్మీదేవి, అంజలి పాల్గొన్నారు. **చాగలమర్రి :** ఐదేళ్లలోపు చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసమే జ్ఞాన జ్యోతి శిక్షణ ఇచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారులు అనురాధ, న్యాంతుల్లా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలలు తెలియజేసారు. చాగలమర్రి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమాలు ముగిసాయి. ముగింపు సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు నాణ్యమైన బోధనా విధానాలు, పిల్లల సమగ్ర అభివృద్ధి, పోషణ, సృజనాత్మక బోధన వంటి అంశాలపై శిక్షణ ఇచ్చామన్నారు. ఈ శిక్షణ ద్వారా అంగన్వాడి టీచర్లు ఆధునిక విద్యా పద్ధతులు, బాలల అభివృద్ధికి అవసరమైన విధానాలు నేర్చుకుని, వాటిని తమ కేంద్రాలలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌పిలు మహబూబ్ హుసేన్, రవిశంకర్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చాగలమర్రి : శిక్షణలో పాల్గొన్న అంగన్వాడీలు, విద్యాశాఖ అధికారులు

రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి

ప్రజాశక్తి - కొత్తపల్లి

రైతు సోదరులు రైతు విశిష్ట సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎఒ మహేష్ తెలిపారు. మండలంలోని గుమ్మడాపురం, శివపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోందిలో ఆయన పాల్గొని మాట్లాడారు. సొంత భూమి ఉన్న ప్రతి రైతు ఆ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని సూచించారు. లేనిచో ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారాన్ని పొందలేరన్నారు. వేసవిలో లోతుగా దుక్కులు దున్నడంతో భూమిలో ఉన్న పురుగులు ఎండవేడికి నశిస్తాయని, భూమిలో తేమ నిల్వశక్తి పెరుగుతుందన్నారు. నేల కోతకు గురి కాకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి శివమ్మ బాయి, బి మౌనిక, పశుసంవర్ధక సహాయకులు సరిత, రైతులు పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : మండలంలోని మల్యాల గ్రామంలో ఐఎన్‌డి గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్ పొలంబడిని నిర్వహించింది. ఎపిఎస్ఒపిసిఎ కార్యాలయం నుంచి డాక్టర్ ఎం ప్రతాపరెడ్డి, నందికొట్కూరు సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్, ఎఒ షేక్షావలి, మిడుతూరు ఎఒ పీరు నాయక్‌లు గ్రామాల్లో పొలాలను సందర్శించి పప్పుశనగ శాంపిల్స్‌ను పరిశీలన కోసం పంపినట్లు తెలిపారు.

ఆస్పత్రికి పరికరాలను కొనుగోలు చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల అభివృద్ధికి అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని ఎంపిపి దేరెడి చిన్న సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైద్యశాలకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం మంజూరు చేసిన రూ 87,500 నిధులను వినియోగించుకోవాలని చెప్పారు. డాక్టర్ సవిత వైద్యశాలకు డెలివరీ సమయంలో మహిళలకు అవసరమైన వేడి నీటి కోసం గ్లీజరు కావాలని, ల్యాబ్ నిర్వహణ కోసం, ఇన్వర్టర్ ఏర్పాటు చేసుకోవాలని, బాత్ రూములు మరమ్మతు చేసుకోవాలని, ఆస్పత్రికి అవసరమైన చిన్న చిన్న పరికరాలు కొనుగోలు చేయాలని తీర్మానించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు తక్కువగా మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం అభివృద్ధి నిధులను ఇంకా పెంచేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ దస్తగిరి, డాక్టర్ సవిత తదితరులు పాల్గొన్నారు.

రైతుల భాగస్వామ్యంతో రీసర్వే : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - బేతంచర్ల

రెవెన్యూ అధికారులు స్థానిక రైతుల భాగస్వామ్యంతో భూ సర్వేను చేపట్టాలని డోన్ ఆర్‌డిఒ నరసింహులు తెలిపారు. మండలంలోని బుగ్గాన్ని పల్లి గ్రామంలో రీ సర్వేను తహశీల్దార్ ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆర్‌డిఒ మాట్లాడుతు.. బుగ్గాని పల్లి గ్రామంలో 32 బ్లాక్కులుగా రీసర్వే నిర్వహించి ఒక్కొక్క బ్లాక్ రోజుకు 20 ఎకరాలు రీ సర్వే చేయనున్నట్లు తెలిపారు. రీసర్వేను రైతులు, సంబంధిత అధికారులు భాగస్వామ్యంతో నిర్వహిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మహేశ్వర్ రెడ్డి, సురేష్, మండల డిప్యూటీ సర్వేయర్ నాగరాజు నాయక్, గ్రామ విఆర్‌ఒలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండలాల నూతన అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండలాల నూతన అధ్యక్షులను నియమించినట్లు డీసీసీ అధ్యక్షులు జే. లక్ష్మి నరసింహ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల టౌన్ అధ్యక్షులుగా పఠాన్ సలీం ఖాన్, ఆళ్లగడ్డ టౌన్ అధ్యక్షులుగా సుధీర్ పాల్, ఆళ్లగడ్డ రూరల్ ఎస్ .హుస్సేన్ బాష, నందికొట్కూరు టౌన్ అధ్యక్షులుగా షేక్ ఇంతియాజ్ బాష, రూరల్ అధ్యక్షులు బొల్లవరం మనోహర్, డోన్ టౌన్ అధ్యక్షులుగా యాదరబోయిని శేఖర్, రూరల్ పి .మహబూబ్ హుస్సేన్, చాగలమర్రి మండల అధ్యక్షులుగా పి.గౌస్, దొర్నిపాడు మీరావలి, రుద్రవరం పవన్, సిరివెళ్ల టి.జమాల్, శ్రీశైలం గలాది వెంకటయ్య, ఆత్మకూరు షేక్ ముంతాజ్ బీ, వెలుగోడు ముల్లా అక్బర్ సాహెబ్, బండిఆత్మకూరు బియ్యగారి జాహీద్, మహానంది శంసూర్, మిడుతూరు దర్జీ రియాజ్ రెహమాన్, కొత్తపల్లి షేక్ ఆతవుల్లా, పాములపాడు సయ్యద్ షేక్ షా అలి, జూపాడుబంగ్లా గోరంట్ల రామసుందర రెడ్డి, పగిడాల షేక్ అల్లాబకాస్, పాణ్యం గోపాల్ గుర్రమని, గడివేముల కే.శ్రీనివాసులు, ఓర్వకల్ అధ్యక్షులు విశ్వేశ్వర రెడ్డి, కల్లూరు చెన్నయ్య, బనగానపల్లె షేక్షావలి, కోవెలకుంట్ల పాపన్న యాదవ్, ఔకు సత్యం, కొలిమిగుండ్ల ఓబులేసు, సంజామల నాగేష్, ప్యాపిలి సెనగల మహేందర్ నాయుడు, బేతంచెర్ల ధోని రామాంజినేయులు యాదవ్‌లను నియమించినట్లు తెలిపారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల వైఫల్యాలపై ప్రజల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. త్వరలో నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు అన్ని మండలాల అధ్యక్షులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేస్తాం

- మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతి రెడ్డి తులసిరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో, మార్కెట్ యార్డ్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పూర్తి ఆధారాలతో సిఎంఒ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తానని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి తెలిపారు. మంగళవారం విజయవాలోని సిఎంఒ కార్యాలయానికి వెళ్తున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్లు వికలాంగుడుని 'కుంటి నా కొడకా' అంటూ రూ.20 వేలు లంచం అడిగారన్నారు. మరిన్ని విషయాలపై మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిని కలిసి కార్యాలయంలో ఎం బుక్కులు తగలబెట్టడం, ఫైల్స్ మాయం, చేయని పనులకు కోట్లాది రూపాయలు గత ప్రభుత్వ నాయకులు మింగిన విషయాలు మాట్లాడినా నేటి వరకు స్పందన లేదన్నారు. అలాగే మార్కెట్ యార్డ్‌లో లీజు గడువు ముగిసినా దొంగ సంతకాలతో దుకాణాలు లీజుకు తీసుకున్నారని మార్కెట్ యార్డు అధికారినికి, శిల్పా సహకార్, శిల్పా మహిళా బ్యాంక్, శిల్పా రైతు సహకార సొసైటీకి నోటీసులు కూడా ఇవ్వడంలేదన్నారు. ఈ విషయాలపై సిఎంఒ కార్యాలయంలో పూర్తి ఆధారాలతో సహా పిర్యాదు చేయడానికి వెళ్తున్నట్లు తెలిపారు.

ఆధార్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ కమిషనర్ పి.నిరంజన్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలోని వివిధ వార్డులలో ఆధార్ క్యాంప్‌లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ పి.నిరంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనన ధృవీకరణ పత్రం ఉండి ఆధార్ కార్డు లేని వారికి, అప్డేట్‌కు ఈ నెల 28వ తేదీ వరకు 6 సంవత్సరాలలోపు వారు 21,916 మంది, 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపువారు 63,498 మంది, 15 సంవత్సరాల నిండిన వారు 68,078 మంది, అందుకు గాను మొత్తం 1,31,576 మందికి ఆధార్ కార్డు నమోదు చేసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున నంద్యాల పట్టణంలోని సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని స్కూల్స్‌లో అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులకు, ప్రజలందరికీ తెలియపరిచి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆధార్ స్పెషల్ క్యాంపు సంబంధించి అందరూ వార్డు సచివాలయ సిబ్బంది ముఖ్యంగా వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ, ఎడ్యుకేషన్ సెక్రెటరీ, వెల్ఫేర్ సెక్రెటరీ, మహిళా పోలీసులు, రెవిన్యూ సెక్రెటరీలు ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు. ప్రతి రోజు చేపట్టి పూర్తి చేసిన వివరాలను రిపోర్టు, వాట్సప్ గ్రూప్ ద్వారా పురపాలక సంఘ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

ఎన్ఎంఎంఎస్‌కు పాతపేట విద్యార్థి

ప్రజాశక్తి - డోన్ : పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి. శ్యాం కుమార్ ఎన్ఎంఎంఎస్(ఉపకరా వేతనం)కు ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితం పొందవచ్చున్నారు. సబ్జెక్టు వారీగా చక్కగా నేర్చుకుని, రీజనింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట లక్ష్మీ,రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, సుబ్బరాయుడు, మధు సూధన్ రెడ్డి, విజయ కుమార్, సుభాన్, జయసుబ్బ రాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, రమేష్, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, మునిరాజు, శర్మ, పాల్గొన్నారు.

పశు బీమాపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - అవుకు : మండలంలోని రైతులు పశువులకు బీమాను తప్పక చేయించుకునే విధంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని డాక్టర్ భారతీదేవి తెలిపారు. మంగళవారం పశు వైద్యశాలలో పశు వైద్య సిబ్బందికి డాక్టర్ భారతీదేవి పశువైద్య సేవలు గురించి సూచనలు, సలహాలు అందించారు. మార్చి 1వ తేదీ నుంచి గాలికుంటు వ్యాధికి టీకాలను వేయాలని తెలిపారు. పాడి పశువులకు, ఎద్దులకు ముఖ్యంగా బీమా కల్పించే విధంగా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి చేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాపనంతపురంలో ఆర్థిక అక్షరాస్యత దినోత్సవం

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఆత్మకూరు మండలం బాపనంతాపురం గ్రామంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆత్మకూరు సీనియర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గృహ బడ్జెట్, బ్యాంక్ ఖాతా తెరవడం, సూక్ష్మ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. సేవింగ్ పథకాలైన పిపిఎఫ్, ఏపీవై, సుకన్య సమృద్ధి యోజన, ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు. అలాగే.. ఎస్ఎస్‌టిసిఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఒ. శంకరయ్య, బి. విజయ రాజులు సిబిల్ స్కోర్, బాధ్యతాయుతమైన రుణాలు, డిఐసిజిసిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆత్మకూరు బిజినెస్ కరస్పాండెంట్, విఒఎ, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన దేవాలయాలు

ప్రజాశక్తి - ఆత్మకూరు : శివరాత్రి మహోత్సవ వేడుకలకు ఆత్మకూరు పట్టణంలోని పలు శివాలయాలు విద్యుత్ అలంకరణతో ముస్తాబయ్యాయి. అలాగే నల్లమల అడవిలో ఉన్న రుద్రకోడూరు, ఇందిరేశ్వరం సమీపంలోని గుమ్మతం దేవాలయాలు, నల్లమల్ల అడవిలోని పురాతన దేవాలయాలు శివరాత్రి వేడుకల సందర్భంగా నిర్వాహకులు ఘనంగా దేవాలయాలకు విద్యుత్ అలంకరణ చేశారు. బుధవారం రాత్రి జరగనున్న జాగరణ సందర్భంగా ఆలయ దేవాలయాల పరిధిలో వివిధ సాంస్కృతిక కళారూపాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. స్థానిక ఆర్‌టిసి డిపో అధికారులు నల్లమల్ల అడవిలోని శివాలయాలకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు సిద్ధమయ్యారు.

పేషెంట్లకు వైద్యులు అందుబాటులో ఉండాలి

సూపరిన్‌టెన్‌డెంట్ ఒపి విభాగాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాలులో వివిధ విభాగాల హెచ్‌ఒడిలతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఐవిఆర్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ , ఈ హాస్పటల్ వంటి పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించిన ఇంప్లిమెంటేషన్ ప్రాపర్‌గా జరిగేటట్టు చూసుకోవాలని సంబంధించిన హెచ్‌ఒడిలకు ఆదేశించారు. ఆసుపత్రిలోని ఈహాస్పిటల్‌లో ఇంప్లిమెంటేషన్ పలు విభాగాలలో ఒపి , డిశ్చార్జ్ మాడ్యూల్ ఇంప్రూవ్‌మెంట్ చేయాలన్నారు. (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) ఐవిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సిస్టంలోని ఆరు అంశాలపైన సమీక్ష జరిపి తగు సూచనలను ఇచ్చామని అన్నారు. ముఖ్యంగా వైద్యులు , వైద్య సిబ్బంది పేషంట్స్ అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో సమయపాలన ఉండాలని ఎల్లవేళలా వారికి పేషంట్స్‌కు అందుబాటులో ఉండి రోగులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని హెచ్‌ఒడిలను ఆదేశించారు . నూతనంగా వచ్చే హౌస్ సర్జన్లకు ఎఫ్ఆర్ఎస్, డ్రెస్ కోడ్, ఐడి కార్డ్ ప్రాపర్‌గా అటెండెన్స్ మేంటేన్ అయ్యేలా చూసుకోవాలని సంబంధించిన హెచ్‌ఒడిలను ఆదేశించారు. ఆస్పత్రిలో ఉన్న వెల్నెస్ క్లినిక్ సంబంధించిన పేషెంట్లకు ఆయా విభాగాలలో నుండి పేషెంట్లకు వెల్నెస్ క్లినిక్‌కు వచ్చే విధంగా అవేర్నెస్ చేయాలన్నారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ మెడిసిన్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆసుపత్రిలోని అవుట్ సైడ్ ఇన్వెస్టిగేషన్స్ , మెడిసిన్స్ బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్ ఒడిలను ఆదేశించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలలో ఎసిల మరమ్మతులను పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. త్వరలో పలు ఒపి విభాగాలకు సర్‌ప్రైజ్ విజిట్ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్, డాక్టర్ శ్రీరాములు, ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్‌ఒడిస్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ హరిచరణ్, డాక్టర్ మాధవి శ్యామల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డాక్టర్ శివబాల నగాంజన్, డాక్టర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బిసి రుణమేళాకు 5716 దరఖాస్తులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా బిసి, కాపు, ఇబిసి వారికి సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడంతో నగరంలోని బిసి, కాపు, ఈ బిసికి చెందిన అర్హులైన పేదలందరూ 5716 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారికి సోమ, మంగళ వారాలు కర్నూలు నగరపాలక సంస్థ కొత్త కౌన్సిల్ హాలులో వివిధ బ్యాంకర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించామని టిపిఆర్ఒ వెంకట్ లక్ష్మి తెలిపారు. ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ బిసి 103, కాపు 42, ఎబిసి 46 మందికి మాత్రమే ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. సబ్సిడీ రుణాలు ఇస్తామని చెప్పడంతో నగరంలోని బిసి, కాపు, ఇబిసి కులాలకు చెందిన అర్హులైన పేదలందరూ 5,716 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. సోమ, మంగళవారాల్లో అర్హులైన వారిని గుర్తించి రుణమేలకు దరఖాస్తు చేసుకున్న వారికి పిలిచి దరఖాస్తులు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ ,ఎబిజిబి, ఎస్‌బిఐ, యుబిఐ, పిఎన్‌బి, కరూర్ వైశ్యాబ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ,సెంట్రల్ బ్యాంక్, బిఒబి లాంటి 11 బ్యాంకులు సంబంధించిన 69 బ్రాంచీల అధికారులు తమకు ఇచ్చిన టార్గెట్ల ప్రకారంగా ఎన్నిక చేసేందుకు రుణమేగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఒక నెల మాత్రమే ఉండడం చేత కొందరికి మాత్రమే రుణ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ శాతం సబ్సిడీ రుణాలు అందజేస్తారని తెలిపారు. సబ్సిడీ 50శాతంతో రుణాలు ఇస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఎక్కువ శాతం అర్హులైన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవడంతో దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు దరఖాస్తు ఫారం తో పాటు క్యాస్ట్ సర్టిఫికేట్ ,ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు జిరాక్స్‌లు తీసుకొని వెళ్లడంతో ఆ ప్రాంతం కళకళలాడమే కాకుండా ఆ ప్రాంతంలోని జిరాక్స్ సెంటర్లకు గిరాకీ పెరిగింది. ఎక్కువ శాతం ఎమ్మెల్యేలు ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధులు చెప్పిన వారికే రుణాలు ఇస్తారని పుకార్లు వినిపించాయి. దీనితో అర్హులకు కాకుండా అనర్హులకు సబ్సిడీ రుణాలు పొందేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి.

దేవమ్మకు ఆర్థిక సాయం

జిఎన్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగేశ్వరయ్య

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జిఎన్ఆర్ హాస్పిటల్‌లో గత మూడు సంవత్సరాలుగా ఆయాగా పనిచేస్తున్న దేవమ్మ భర్త అనారోగ్యంతో మృతి చెందాడు ఆమెకు ఇద్దరు కుమార్తెలు విషయం తెలుసుకున్న డాక్టర్ నాగేశ్వరయ్య ఆమెకు ఆమెకు ఆర్థిక సహాయంగా రూ.50 వేలు జిఎన్ఆర్ హాస్పిటల్‌లో సహాయం అందించారు. భవిష్యత్తులో ఆమెకు వారి కుమార్తెలకు చదువులకు , హాస్పిటల్ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రతి హాస్పిటల్ లో పనిచేస్తున్న ఆయాలు , నర్సులు ,డ్యూటీ నర్సులు బీదవారు ఎంతోమంది ఉంటారు హాస్పిటల్ కి నమ్మే వాళ్లు పనిచేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటారని, అలాంటి వారికి హాస్పిటల్ అండగా నిలవాలని నేను కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిఎన్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగేశ్వరయ్య, వారి సతీమణి లక్ష్మీదేవి, డాక్టర్ మహేష్ నాయుడు, డ్యూటీ డాక్టర్ నాగేంద్ర, మేనేజర్ శివ , హాస్పిటల్ ఇన్చార్జి కుమార్, జిఎన్ఆర్ హాస్పిటల్ నర్సులు డాక్టర్లు పాల్గొన్నారు.

మహిళకు సాయం అందజేస్తున్న ఎన్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగేశ్వరయ్య

మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేసిన మహిళ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎపిజెఎసి అమరావతి మహిళా విభాగం నేతలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషను ఎపిజెఎసి అమరావతి ఆధ్వర్యంలో కలిశారు. జిల్లా చైర్మన్ కెవై. కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజా, మహిళా విభాగం చైర్మన్ సాయిరాభాను, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, ఎపి ప్రభుత్వ వాహన డ్రైవర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.పని ప్రదేశాలలో లైంగిక వేధింపులను అరికట్టడానికి ప్రభుత్వ కార్యాలయాలలో షీబాక్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అనుమతించాలని కోరారు.

పారిశుధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి - నందవరం:మండలంలోని కనుకవీడు గ్రామంలో పారిశుధ్య పనులను అధికారులు ముమ్మరం చేశారు. ప్రజాశక్తి ప్రచురించిన 'లోపించిన పారశుధ్యం' కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం ఉదయం నుంచే ప్రధాన డ్రెయినేజీలో పూడిక తీసే కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ఉన్న డ్రెయినేజీల్లో పూడికను తీసేశారు. రోడ్లపై ఉన్న చెత్తా చెదారాన్ని ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రామారావు మాట్లాడారు. గ్రామంలోని పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నష్టపోతాం ఆదుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

తుంగభద్ర నది ఒడ్డున వేస్తున్న రోడ్డుతో పేద దళితులు తీవ్రంగా నష్ట పోతున్న వారిని ఆదుకోవాలని రోజా మహిళా ఐక్యసంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. కర్నూలు నగరం మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు.

మంగళవారం రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ 50 ఏళ్లుగా పారుతున్న మురికి నీటితో ఫారంగడ్డి పెంచుకుంటూ నిరుపేద దళిత కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని, తుంగభద్రనది ఒడ్డున వేస్తున్న రోడ్డుతో వచ్చే మురికి నీరు నిలిచిపోతుందని, వేసుకున్న గుడిసెలు తొలగించారు. ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఆ కుటుంబాలు పెంచుతున్న ఫారంగడ్డితో గోషాలతోపాటు ఇతర గేదెలకు ఆహారంగా ఉపయోగపడుతూ ఉంద నీ వాటితో వచ్చే కొంత నగదుతో ఆ దళిత కుటుంబాలు జీవనం సాగిస్తూ వస్తున్నారన్నారని, వాందరిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల రాజు, మీసాల రామేశ్వరమ్మ, మీసాల దేవిక, మీసాల రంగమ్మ, మీసాల లలితమ్మ, భీసమ్మ, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞా నజ్యోతి 6 రోజుల శి క్షణ

ప్రజాశక్తి -కోడుమూరు రూరల్

మూడు నుండి ఐదు సంవత్సరాల బాలబాలికల శారీరక, మనోవికాస అభివృద్ధికి పాటుపడే అంగన్వాడి ఉపాధ్యాయుల ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం కోడుమూరు జిల్లా పరిషత్ హైస్కూల్ బాయ్స్‌లో ఈనెల 18 నుంచి 25 తారీకు వరకు నిర్వహించారు. ఈ క్షణలో 73 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులు ఉత్సాహంగా, ఆడుతూ పాడుతూ విద్యార్థులకు బోధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల స్థాయి శిక్షణ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా మండల విద్యాధికారి వసంత లక్ష్మి బా య్, మండల విద్యాధికారి 2 బి . తైయమూర్ బాషా వ్య వారించారు . స్కూల్ రెడీనెస్, మేళా కార్యక్రమాన్ని చివరి రోజైన మంగళవారం అంగన్వాడీ ఉపాధ్యాయులు ప్రదర్శించారు. ఆర్‌పిలుగా విజయలక్ష్మి, మురళి ,శ్రీనివాసులు ఎస్‌జిటి టీచర్స్ వ్యవహరించారు. భాస్కర్ ,సోమేశ్వరి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

సి బెళగల్‌లో అవీ..ఇవీ...

ప్రజాశక్తి -సి బెళగల్ : మండలంలో పిఎం కిసాన్ 19వ విడత కింద 7471 మంది రైతులకు కోటి 49 లక్షలు ఖాతాల్లో జమ అయినట్లు ఎఒ మల్లేష్ కుమార్ అధ్యక్షతన, రైతుల సమీక్షలో భాగంగా ఎడిఎ సాలు రెడ్డి పేర్కొన్నారు.గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే ఉంచాలని సిఐటియు డివిజన్ నాయకులు మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం పోలాకల్‌లో ఎబిజిబి మేనేజర్ అధ్యక్షతన కార్మిక సంఘాల మధ్య ఆందోళన చేపట్టి కార్యాలయం తరలింపును ఉపసంహరించుకోవాలన్నారు. మండలానికి పల్లెపండుగ రెండో విడతలో భాగంగా సిసి రోడ్లకు 90 లక్షలు మంజూరు అయినట్లు పిఆర్ ఎఇ వెంకటప్రకాష్ తెలిపారు. ఎంపిడిఒ రానెమ్మ, శిశుసంక్షేమ సూపర్ వైజర్ మల్లేశ్వరి లు జ్ఞానజ్యోతి శిక్షణ చివరి రోజున అంగన్వాడీ, మహిళా పోలీస్ లతో సమీక్షించారు. బాలలకు క్రమ శిక్షణ బుద్ధులు, జీవిత మెల కువలపై వివరించారు.ఎస్సి, బీసీ రుణాల కోసం కులం, ఆదాయం ధ్రువ పత్రాలను తక్షణమే అభ్యర్థులకు అందేలా చూడాలని తహశీల్దార్ పురుషోత్తం, మండల సర్వేయర్ నాగ భూషణం లు విఆర్‌ఒలకు సూచించారు.

యాగంటిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

బనగానపల్లె: మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ఇఒ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం వద్ద ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి పూజలు నిర్వహించారు. ధ్వజారోహణ ఘనంగా జరిపారు. కార్యక్రమంలో యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌళేశ్వర రెడ్డి, ఆలయ పూజారులు, సిబ్బంది ప్రసాద్,రమేష్ బాబు పాల్గొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల వసతి సదుపాయాలు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

చిన్మయ పాఠశాలలో క్రీడా పోటీలు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

సంకల్ బాగ్ లోని చిన్మయ విద్యలయంలో ఘనంగా క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ పోటీలలో ఓబులాపురం లోని వివియస్ గ్రామీణ పాఠశాల, రామేశ్వరనగర్‌లోని వికెయం లీడర్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అధినేత టిజి శివరాజ్ , కర్నూలు జిల్లా పిఇటి అధ్యక్షులు చిన్న సుంకన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ప్రతిరోజు రెండు గంటలసేపు క్రీడలకు సమయాన్ని కేటాయించాలని అప్పుడే విద్యార్థి దేహదారుఢ్యం, క్రమశిక్షణ మెరుగుపడతాయని తెలిపారు. నేటి అపజయాలను రేపటి విజయంగా తీర్చిదిద్దాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మల్లికార్జున, లక్ష్మణ్, కళ్యాణదుర్గం స్వర్ణలత తల్లిదండ్రులు పాల్గొన్నారు.